తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టులు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్


నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 282 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 24 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



# ఆర్థికస్థితి గాడిన పడేనా..!

## జిఎస్టీ స్లాబులపై చర్చించాలి.. బడ్జెట్ కేటాయింపుల్లో సమతుల్యత రావాలి

2

దేశంలో యువతకు ఉద్యోగాలను కల్పించాలంటే ప్రజలకు మౌలిక వసతులు కల్పించే ప్రాజెక్టులు పెద్దఎత్తున చేపట్టడం కీలకం. భవిష్యత్‌లో ప్రభుత్వ ఖజానాకు స్థిర ఆదాయం రావాలన్నా, పెద్దఎత్తున ప్రైవేటు పెట్టుబడులను రావాలన్నా ఇందులో ప్రభుత్వ పెట్టుబడులు ముఖ్యం. ఎన్నికల ముందు ప్రవేశ పెట్టనున్న ఓటాన్ అకౌంట్‌లో ఇలాంటి కసరత్తు జరగాలి. అది కొత్తగా ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత సాకారం కావాలి.



## ఫేజ్-2 మెట్రో రూట్‌మ్యాప్‌ను ఖరారు చేసిన అధికారులు

### 2వ కారిడార్ పొడిగింపుతోపాటు 4కొత్త కారిడార్లు కలిపి కొత్త రూట్‌మ్యాప్ సిద్ధం

హైదరాబాద్, జనవరి 23 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలో పెరిగిన ట్రాఫిక్ రద్దీని నివారించడంతోపాటు భవిష్యత్ రవాణా అవసరాలను, ఎయిర్‌పోర్టు కనెక్టివిటీని దృష్టిలో ఉంచుకొని మెట్రోరైలు రెండో దశ ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు 70 కిలోమీటర్ల పొడవుతో రూపొందించిన ఫేజ్-2 మెట్రో రూట్‌మ్యాప్‌ను ఖరారు చేశారు. రెండో కారిడార్ పొడిగింపుతోపాటు నాలుగు కొత్త కారిడార్లు కలిపి కొత్త రూట్‌మ్యాప్‌ను రూపొందించారు. దీనికి

మిగతా 2 లో

## రెచ్చిపోతున్న డ్రగ్స్ మాఫియా

### ప్రభుత్వం విధించిన రేట్లకే మాత్రమే షాపులు మందులు విక్రయించాలి

### నఖిలీ మందులపై కఠిన చర్యలు తీసుకుంటాం

### కీలక విషయాలు వెల్లడించిన తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ డిజి కమల్ హాసన్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 23 (తీన్మార్ న్యూస్): డ్రగ్స్ మాఫియా రెచ్చిపోతున్న వేళ తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ డిజి కమల్ హాసన్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం విధించిన రేట్లకు మాత్రమే మెడికల్ షాపులు మందులు విక్రయించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన మందులు సరఫరా అయ్యేలా చూడటం డ్రగ్ కంట్రోల్ అధికారులగా అది తమ బాధ్యత అని చెప్పారు. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ యాక్ట్‌ను పక్కాగా



మిగతా 2 లో

## వచ్చే నెల నుండి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ అమలు

### 100 రోజుల్లో ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం


### స్పష్టం చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



2 లో..

## మొదటి రోజే బాలరామునికి కానుకగా రూ.11 కోట్ల విలువైన కిరీటం

### శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ధర్మకర్తల సమక్షంలో కిరీటం బహుకరణ



2 లో..




## టిఎస్పీఎస్సీ చైర్మన్ ఎంపికపై దృష్టి సారించిన ప్రభుత్వం

### చైర్మన్ కోసం ముగ్గురు పేర్లను స్క్రీనింగ్ కమిటీ పరిశీలిస్తున్నట్లు సమాచారం

తెలంగాణ బ్యూరో, జనవరి 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎంపికపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఈ పదవిని కట్టబెడతారనే ప్రచారం నడుస్తోంది. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ పదవి కోసం మొత్తం ముగ్గురు పేర్లను స్క్రీనింగ్ కమిటీ పరిశీలించినట్టు తెలుస్తోంది. అయి-ంతే గవర్నర్ ఆమోదానికి సింగిల్ నేమ్ సిఫారసు చేశారని అది కూడా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిదేనని తెలుస్తోంది. చైర్మన్

మిగతా 2 లో




## మేడారం జాతరకు ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

### అధికారులను ఆదేశించిన గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ

ములుగు, జనవరి 23 (తీన్మార్ న్యూస్): ఫిబ్రవరి లో జరాబోవు మేడారం మహా జాతరలో భక్తుల సౌకర్యార్థం చేపట్టిన పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ డా.ఎ.శరత్ అన్నారు. మంగళవారం గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ డా. ఎ. శరత్, డైరెక్టర్ ఇ. వెంకట్ నర్సింహారెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి, మేడారంలో చేపడుతున్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా వన దేవతలను దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న మంచే నుండి క్యూ లైన్ ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం మేడారంలోని సమక్క భవనం (ఆదివాసీ భవనం) అధికారులతో సమీక్షలో సెక్రటరీ మాట్లాడుతూ, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పూర్తయిన పనులు భక్తులు అధికంగా ఇప్పటినుండే వస్తున్నందున అందుబాటులోకి

మిగతా 2 లో



## బీఆర్ఎస్ పై బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘునందన్ ఘాటు విమర్శలు

### అధికారం కోల్పోయాక కార్యకర్తలు గుర్తొచ్చారా అంటూ వాఖ్యలు

### మెదటి ప్రాధాన్యతగా శంకరమ్మ, శ్రీనివాస్ లాంటి వాళ్లకు సీట్లు ఇవ్వాలని సూచనలు

తెలంగాణ బ్యూరో, జనవరి 23 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీ పై బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే రఘునంధన్ రావు విమర్శలు గుప్పించారు. అధికారం కోల్పోయాకా బీఆర్ఎస్‌కు కార్యకర్తలు గుర్తొచ్చారా.. అని ప్రశ్నించారు. ఉద్యమకారులకు సీట్లు ఇస్తామంటోన్న

మిగతా 2 లో

## ప్రతి నెల 1న ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు పడాలి

### బడ్జెట్ సన్నాహక సమీక్షా సమావేశంలో కోరిన మంత్రి పొన్నం



2 లో..

# ఆర్థికస్థితి గాడిన పడేనా



ం తీన్మార్ న్యూస్ డెస్క్, జనవరి 23 (తీన్మార్ న్యూస్): ఆర్థిక నిపుణులు సైతం మౌలిక సదుపాయాల కల్పనలో పెట్టుబడుల అవసరాన్ని పలుమార్లు ప్రస్తావించారు. దీంతో పాటు ద్రవ్యలోటును అధిగమించడం, ఆత్మ నిర్భర భారత్ సాధించే దిశగా అడుగులు వేయడం వంటి అంశాలు ఈ బడ్జెట్‌లో కీలకం కావాలి. ఈ సవాళ్లను ఎలాంటి పరిష్కార మార్గాలు చూపుతారో చూడాలి. గత కొంతకాలంగా జీఎస్టీ వసూళ్లు పెరుగు తుండటం ప్రభుత్వం సమ- ర్థతగా అంచనా వేస్తోంది. ఇదంతా ప్రజల జీవనప్రమాణాలు పెరిగాయన్న ధోరణిలో ఉంది. ప్రతి పనికి జిఎస్టీ వసూలు చేయడం దారుణం కాక మరోటి కాదు. ఇన్సూరెన్స్‌పైనా జిఎస్టీ వసూళ్లు సామాన్యులకు భారంగా మారింది. ఇదంతా అభివృద్ధికి సూచిక అన్న రీతిలో ప్రధాని మోడీ భావిస్తున్నారు. ప్రజల ఆదాయాలు మునుపటి స్థాయిలో లేని కారణంగా జిఎస్టీ స్లాబులను తగ్గించాలన్న డిమాండ్ వస్తోంది. అయితే, డిమాండ్‌ను బడ్జెట్‌లో చేపట్టాల్సి ఉంటుంది. ఇందుకోసం కొన్ని రాయితీలు ప్రకటించడం అనివార్యం కావాలి. కరోనా సంక్షోభం తర్వాత అన్నీ ఇప్పుడిప్పుడే సర్దుకుంటు న్నాయి. ఈ సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థకు బూస్టింగ్ ఇచ్చే బాధ్యత కేంద్ర ఆర్థిక మంత్రిపై ఉంటుంది. ఇలాంటి ప్రతికూల సమయంలో పెడుతున్న బడ్జెట్ తయారీ విషయంలో మంత్రి నిర్మలా సీతారామన్ ఆచితూచి అడుగేయాల్సి ఉంది. బాగా దెబ్బతిన్న రంగాలను గాడిలో పెట్టాల్సిన సమయం కావడంతో ముఖ్యంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ఎలాంటి నిర్ణయాలు, కేటాయింపులు చేయాలన్నదే చాలా కీలక అంశం. దేశంలో సంఘటిత, అసంఘటిత రంగాలలో అనేక మంది ఉద్యోగాలు, ఉపాధిని కోల్పోయి కనీసం బతుకు బండిని నడిపించడానికి కూడా చాలా అవస్థలు పడ్డారు. వారికి ఆశాదీపంలా బడ్జెట్ ఉంటుందని అందరూ ఆశిస్తున్నారు. బడ్జెట్ అనగానే సగటు మనిషి ఎదురు చూసేది ఆదాయపు పన్ను శ్లాబు గురించే. వార్షికాదాయం రూ.5లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించాలన్న డిమాండ్ చాలా ఏళ్లుగా ఉంది. అయినా, గత కొన్ని బడ్జెట్‌ల నుంచి ఆ ఊసే లేకుండా పోయింది. ఇటీవల జరిపిన ఓ సర్వేలో బడ్జెట్‌లో 40 శాతం మంది పన్ను ఊరట గురించే ప్రస్తావించడం బట్టి వారి ఆకాంక్షను అర్థం చేసుకోవచ్చు. పైగా కొవిడ్ కారణంగా ఆదాయాలు పడిపోయిన నేపథ్యంలో ఈ సారి ఈ డిమాండ్ మరింత బలంగా వినిపిస్తోంది. వేతన జీవికి ఊరట కల్పించే ఈ నిర్ణయంపై ఆర్థికమంత్రి ఆలోచనుల ఎలా ఉ న్నాయో చూడాలి. అతలాకుతలమైన దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉంటుందా? కుదేలైన సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చే నిర్ణయాలు ఉంటాయా? వరాలు ప్రకటిస్తారా లేక పన్నులు వడ్డిస్తారా? లాంటి ఎన్నో ప్ర శ్నలు ప్రతి ఒక్కరిలో ఉన్నాయి. అటు ప్రభుత్వ, ప్రతిపక్ష, పారిశ్రామిక వర్గాల్లోనే కాకుండా ఇటు సామాన్య ప్రజలు సైతం ఈ బడ్జెట్‌పై ఉ త్కంఠగా ఎదురు చూస్తున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఇంతకుముందెన్నడూ లేనిదిగా ఈ బడ్జెట్ తయారు చేస్తున్నట్లు ప్రకటించడంతో అందరికీ కేంద్ర బడ్జెట్ పై ఆశలు, అంచనాలు పెరిగిపోయాయి. కరోనా పుణ్యమా అని మన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో లోటుపాట్లు బయటపడ్డాయి. ఈ పరిస్థితుల్లో ఆరోగ్య సంరక్షణకు కేటాయింపులు పెంచాల్సి ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే ఆరోగ్య సంరక్షణకు మన దేశం వెచ్చిస్తున్న మొత్తం తక్కువగా ఉందనే చెప్పాలి. భవిష్యత్‌లో కరోనా లాంటి వైరస్‌లు వచ్చే ముప్పును దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను చక్కదిద్దు కోవాలి. జీడీపీలో కనీసం ఈ రంగానికి 2.5 శాతం కేటాయింపులు జరపాలి. వైద్య రంగానికి విడిగా ఒక 'నిధి' ని ఏర్పాటు చేయడంతో పాటు వైద్య రంగంలో పరిశోధనలకు మరిన్ని నిధులు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ వైద్య రంగంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బలోపేతం చేయాలి. ప్రస్తుతం జీడీపీలో 1.4 శాతంగా ఉన్న వైద్య రంగ వ్యయాన్ని 2024 నాటికి 4శాతానికి పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం విధించుకున్న లక్ష్యాన్ని అందుకునేలా కేటాయింపులు ఉండాలి. ఉపాధి, ఉద్యోగ అవకాశాల పెంపు, అసంఘటిత రంగాలు బలోపేతం చేయడం, మార్కెట్ గిరాకీ పెంచడం, దెబ్బతిన్న అన్ని రంగాలను గాడిలో పెట్టడం, పన్నుల భారం వేయకుండా, జనాల కొనుగోలు శక్తి పెంచేలా నిర్ణయాలు, కేటాయింపులు ఉండాల్సిన కీలక బడ్జెట్ ఇది. కరోనా కారణంగా ఎక్కువ దెబ్బపడింది టూరిజంపైనే. ప్రత్యేకించి విమానయానం, హోటళ్ల బిజినెస్ దారుణంగా దెబ్బతిన్నది. లక్షల మంది నిరుద్యోగులుగా మారారు. ఆ రంగాలను ఆదుకునేందుకు వాటిలో ఈక్విటీ పెట్టుబడులు పెట్టడం, పన్ను రిబేట్లు, పన్ను రాయితీలు కల్పించడం చాలా అవసరం. అదేవిధంగా భారీ వివాహాల వంటి ఎలాంటి వేడుకలు లేకపోవడంతో ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగం కుంగిపోయింది. ఆ రంగానికి అండగా నిలిచే ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయాలి. ఉ పాధి కల్పనకు మరో ప్రధాన రంగం రియాల్టీ ,హౌసింగ్. దేశంలో అసంఘటిత రంగానికి చెందిన కోట్లాది మంది కార్మికులు ఈ రంగంపై ఆధారపడి ఉన్నారు. ముఖ్యంగా ఎంఐజీల అర్హత, ప్రిన్సిపల్, వడ్డీ తిరిగి చెల్లింపు పరిమితులు పెంచితే ఈ రంగంలో డిమాండ్ పెరుగుతుంది. రియాల్టీ, హౌసింగ్ రంగంపై ఆధారపడ్డ సిమెంట్, ఐరన్, పెయింట్ వంటి ఇతర ఉప రంగాలు ప్రభావితమై ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దీని ద్వారా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి జనాలకు పనులు పెరిగితే వాళ్లకు కొనుగోలు శక్తి మె- రుగ వుతుంది. దీని ద్వారా మార్కెట్‌లో డిమాండ్ పెరుగుతుంది. పారిశ్రామిక రంగంలో ఉపాధి పెంచే ఉద్దీపనాలు ఈ బడ్జెట్ లో ఉ ండాలని ఆ వర్గాల ప్రతినిధులు ఆశిస్తున్నారు. ముఖ్యంగా మైక్రో, స్మాల్, మీడియం స్కేల్ పరిశ్రమ పన్నుల చెల్లింపుల విషయంలో ఒక ఏడాది పాటు రాయితీలు ప్రకటించాలని కోరుకుంటున్నారు. మన దేశంలో 50 శాతంఎగుమతులు మైక్రో, స్మాల్, మీడియం స్కేల్ సంస్థల ద్వారా జరుగుతున్నాయి. కాబట్టి వాటి ఉత్పత్తులపై ఎక్స్‌పోర్ట్ ట్యాక్స్ తగ్గించాలి. గడిచిన కొన్ని నెలలుగా జీఎస్టీ వసూళు పెరిగినప్పటికీ, మార్కెట్లో గిరాకీ లేకపోవడంతో పరిశ్రమల టర్నోవర్ పెరగడంలేదు. ఉపాధి అవకాశాలు పెరిగితేనే మార్కెట్లో కొనుకోలు శక్తి పెరిగి గిరాకీ ఏర్పడుతుంది. బీమా, పింఛన్ విభాగాల్లో 49శాతం వరకు విదేశీ పెట్టుబడులను అనుమతిస్తున్నారు. ఈ రంగంలో ఎఫ్‌డీఐలను 75 శాతం వరకు అనుమతించాలన్నది దీర్ఘకాల డిమాండ్. ఈ నేపథ్యంలో ఆ రంగంలోకి విదేశీ పెట్టుబడులు మరింతగా వస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. మరోవైపు ప్రస్తుత సంక్షోభ పరిస్థితులలో పరిశ్రమలకు కావలసిన 'వర్కింగ్ కాపిటల్'ను సమకూర్చడానికి ప్రభుత్వ రంగ బ్యాంకులను బలోపేతం చేయాలి. అలాగే ప్రభుత్వ బ్యాంకుల్లో మొండి బాకీలు మార్చి నాటికి 12.5 శాతానికి పెరుగుతాయన్న అంచనాలు ఉన్నాయి. వాటి నిరోధానికి సంబంధించి కూడా బ్జడెట్‌లో ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితులలో పన్నులు పెంచి ప్రజలపై భారం వేయడం ఏమాత్రం మంచి ఆలోచన కాదు. ట్యాక్సులు పెంచితే మార్కెట్‌లో డిమాండ్ పడిపోయే ప్రమాదం ఉంది. అందుకని కేంద్రం ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆదాయం పెంచుకోవాలి. ఇన్‌ఫ్రాస్టక్చర్, వ్యవసాయ రంగాలకు కేటాయింపులు పెంచాలి. అలాగే ఎగుమతి, దిగుమతి సుంకాల విషయంలో లగ్జరీ వస్తువులపై ట్యాక్సులు పెంచవచ్చు. ఆటోమొబైల్, రిటైల్, ఇతర రంగాలపై పన్నుల విధానంలో మార్పులు చేయకపోవడమే మేలు. తిరిగి ఆర్థిక పరిస్థితి పట్టాలెక్కాలంటే ఈ సమయంలో ఉద్యోగ అవకాశాలు పెంచేవిధంగా, మార్కెట్ గిరాకీ పెరిగే బడ్జెట్ రావాలి.

## ఫేజ్-2 మెట్రో రూట్‌మ్యాప్‌ను ఖరారు చేసిన అధికారులు

**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వపరంగా ఆమోదముద్ర పడితే తదుపరి ప్రక్రియ మొదలవుతుందని హెచ్ఎంఆర్ఎల్ అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం రూపొందించిన విస్తరణ ప్రణాళికలను పక్కనబెట్టి, తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి మెట్రో కనెక్టివిటీ రీచ్ అయ్యేలా కొత్త రూట్‌ను డిజైన్ చేశారు. హైదరాబాద్ పాత నగరంతోపాటు కొత్తగా అభివృద్ధి చెందిన ప్రాంతాలకు కూడా కనెక్టివిటీ ఉ ండేలా రూపొందించడం విశేషం.




హైదరాబాద్ మెట్రో ప్రస్తుతం మూడు కారిడార్లలో 69 కి.మీ. మేర అందుబాటులో ఉంది. మియాపూర్ టు ఎల్బీ నగర్, జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్, నాగోల్ టు రాయదుర్గం వరకు కనెక్టివిటీ ఉంది. జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకున్న రెండో కారిడార్‌ను ఫేజ్-1లో ప్రతిపాదించిన ఫలక్‌నుమా వరకు పొడిగించి, అక్కడి నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్స్ వరకు మొత్తంగా 7 కి.మీ. పొడిగించాలని కొత్త రూట్‌మ్యాప్‌లో ప్రతిపాదించారు. నాగోల్ మెట్రో స్టేషన్ నుంచి ఎల్బీ నగర్ మెట్రో స్టేషన్ వరకు, అక్కణ్నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్డు, మైలార్‌దేవ్ పల్లి, పీ7 రోడ్డు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు (మొత్తం 29 కి.మీ.), అలాగే మైలార్‌దేవ్ పల్లి నుంచి ఆరాంఘర్ మీదుగా రాజేంద్రనగర్‌లో ప్రతిపాదించిన హైకోర్టు వరకు (4 కి.మీ.) ఉంటుంది. కారిడార్ 5: రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి బయో డైవర్సిటీ జంక్షన్, నానక్ రామ్ గూడ జంక్షన్, విప్రో జంక్షన్, అమెరికన్ కాన్సులేట్ (ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్) వరకు (8 కి.మీ.), కారిడార్ 6: మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి బీహెచ్ఈఎల్ మీదుగా పటాన్‌చెరు వరకు (14 కి.మీ.). కారిడార్ 7: ఎల్బీ నగర్ మెట్రో స్టేషన్ నుంచి వనస్థలిపురం, హయత్ నగర్ వరకు (8 కి.మీ.) ఉ ంటుంది.

## మేడారం జాతరకు ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి**

తేవాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.
పారిశుద్ధ్యం, త్రాగునీటి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి తెలియజేసేటట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు, ఫ్లడ్ లైట్లు, త్రాగునీరు, టాయిలెట్ తదితర అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పారిశు ద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాలన్నారు. భక్తులకు చేపడుతున్న సౌకర్యాల కల్పనలో రాజీపడవద్దని, ప్రతి అంశంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. స్టాళ్ళ వద్ద డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పనులలో వేగం పెంచి చక్కగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, జాతరను విజయవంతం చేయాలన్నారు. సివిల్ పనులు మరో ఏడు రోజుల్లో పూర్తి కానున్నట్లు, రద్దీ నిర్వాహణ పై దృష్టి పెట్టాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల్లో ఫ్లడ్ లైట్లు, బ్యాటరీ ట్యాప్లు తదితర మౌలిక వసతులు కల్పించాలని, విఐపి, వివిఐపి పార్కింగ్ కేంద్రం మధ్య రోడ్ ను చదును చేయాలన్నారు. ప్రతి కేంద్రానికి ఒక మంచి పేరుతో సైన్ బోర్డ్, గేట్, ఎన్ని కార్లు పార్కింగ్ చేయొచ్చు వివరాలు ప్రదర్శించాలని అన్నారు. జంపన్నవాగులో లోతున్న ప్రాంతాలు గుర్తించి ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక లెవలింగ్ సక్రమంగా చేయాలని అన్నారు. అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు.



అత్యవసర వైద్య%శీ% కొరకు వీలయినంత ఎక్కువ సంఖ్యలో మినీ అంబులెన్స్ సిద్దంగా ఉంచాలన్నారు. విధులు దేశం నలుమూలల నుండి వచ్చే భక్తులకు జాతర మధుర జ్ఞాపకంగా ఉండాలన్నారు.

## బీఆర్ఎస్ పై బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘునంధన్ ఘాటు విమర్శలు

**మొదటి పేజీ తరువాయి**

కేటీఆర్..శంకరమ్మ విషయంలో మీరు ఇచ్చిన మాట గుర్తు లేదా అని నిలదీశారు.
అమరవీరుల స్తూపం వద్ద ముక్కు నెలకు రాసి అసలైన ఉద్యమకారులకు అవకాశం ఇస్తామని ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాఘునంధన్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్, పోచమ్మసాగర్ తో బీఆర్ఎస్ నేతలు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. త్యాగం చేసిన కుటుంబాలకు సీట్ల అవకాశం ఇస్తామని చెప్పే దమ్ము,దైర్యం బీఆర్ఎస్ కు ఉ ందా? అని ప్రశ్నించారు. పొత్తు కుదరదని మోదీ చెప్పిన రోజే బీజేపీ, బీఆర్ఎస్ మధ్య తెగతెంపులు అయ్యాయని చెప్పారు. తెలంగాణా సమాజం అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నీ బొంద పెట్టిర్రని అన్నారు. ఎంఐఎంతో నిన్నటివరకు పొత్తు పెట్టుకుంది బీఆర్ఎస్ అదే ఎంఐఎంతో ఇప్పుడు కాంగ్రెస్ దోస్తీ చేస్తుందని చెప్పారు. అప్పనంగా ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడికి భూములు అప్పగించారని విమర్శించారు. మెదట శంకరమ్మ, ఎర్రోళ్ల శ్రీనివాస్ లాంటి వాళ్లకు సీట్లు ఇవ్వండని రఘునంధన్ రావు సూచించారు.

## వచ్చే నెల నుండి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ అమలు

తెలంగాణ బ్యూరో, జనవరి 23 (తీన్మార్ న్యూస్): 100 రోజుల్లో ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కేసీఆర్ సర్కార్ రాష్ట్ర ఖజానాను గుల్ల చేసిందని ఆరోపించారు. అందుకే హామీ అమలు ఆలస్యం అవుతుందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు వచ్చే నెల నుంచి ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ అమలవుతుందని మంత్రి స్పష్టం చేశారు. మంగళవారం గాంధీభవన్ లో మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ త్వరలోనే అమలుచేస్తామన్నారు. బీఆర్ఎస్ నేతల్లాగా తాము ప్రజల్ని రెచ్చగొడితే ఫామ్ హౌస్ దాటకపోయే వారని హెచ్చరించారు. కాళేశ్వరంతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల్లో అక్రమాలపై విచారణ కొనసాగుతుందన్నారు. హామీల అమలుపై ఇవాళ సమీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఇది ఇలా ఉంటే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. అయితే ఈ హామీని వెంటనే అమలు చేయాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. జనవరి నెల కరెంట్ బిల్లులు ఎవరూ కట్టవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. విద్యుత్ బిల్లులను సోనియా గాంధీకి పంపాలన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి కౌంటర్ ఇచ్చారు.

## మొదటి రోజే బాలరామునికి కానుకగా రూ.11 కోట్ల విలువైన కిరీటం

తీన్మార్ న్యూస్ డెస్క్, జనవరి 23 (తీన్మార్ న్యూస్): అయోధ్యలోని రామమందిరంలో సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్ఠ చేసిన రామ్ లల్లా విగ్రహానికి సూరత్‌కు చెందిన ఓ వ్యాపారి రూ.11 కోట్ల విలువైన వజ్ర కిరీటాన్ని విరాళంగా అందించారు. సూరత్‌లోని గ్రీన్ ల్యాబ్ డైమండ్ కంపెనీ యజమాని అయిన ముఖేష్ పటేల్ తన కుటుంబంతో కలిసి అయోధ్యను సందర్శించి, వజ్రం, బంగారం, ఇతర రత్నాలతో అలంకరించబడి, నాలుగున్నర కిలోల బరువున్న కిరీటాన్ని ఆలయ ట్రస్ట్ అధికారులకు సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు, శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ధర్మకర్తల సమక్షంలో ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమంలో పటేల్ కిరీటాన్ని అందజేశారు. కిరీటం కోసం రామ్ లల్లా విగ్రహం తలను కొలిచేందుకు సూరత్ సంస్థకు చెందిన ఉద్యోగులను జనవరి 5న విమానంలో అయోధ్యకు పంపించి కిరీటాన్ని సిద్ధం చేసినట్లు విశ్వహిందూ పరిషత్ జాతీయ కోశాధికారి దినేష్ నవాడియా తెలిపారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధాని మోదీకి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధినేత మోహన్ భగవత్‌కు 3 కిలోల బరువున్న ఆలయ వెండి ప్రతిరూపాలను బహుమతిగా ఇచ్చారు.

## ప్రతి నెల 1న ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు పడాలి

హైదరాబాద్, జనవరి 23 (తీన్మార్ న్యూస్): ప్రతి నెలా ఒకటో తారీఖున ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు పడేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన రవాణా, బీసీ సంక్షేమ శాఖలపై బడ్జెట్ సన్నాహక సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావు, ఫైనాన్స్ జాయింట్ సెక్రెటరీ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపుల్లో రవాణా, బీసీ శాఖలకు ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతుందని రోజుకు 27 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని వెల్లడించారు. ఈ పథకం వల్ల ఆదాయం తగ్గి ఖర్చు పెరుగుతుందని తెలిపారు. అదనంగా కొత్త బస్సుల కొనుగోలుకు సహాయం చేయాలని కోరారు. బ్యాంకు లోన్ లు, కొత్త నియామకాలు చేపట్టేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఉద్యోగులకు సంబంధించిన బాండ్లు, పీఎఫ్, సీసీఎస్ బకాయిలు దృష్టి సారించాలని కోరారు. ప్రతి నెలా ఫస్టుకే ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు పడేలా చూడాలని మహాలక్ష్మి విజయవంతానికి సహకరించాలని సూచించారు.

## రెచ్చిపోతున్న డ్రగ్స్ మాఫియా

**మొదటి పేజీ తరువాయి**

అమలు చేస్తున్నామన్నారు. గత 6 నెలల నుండి నకిలీ మందుల పై నిఘా పెంచామని తెలిపారు. గడిచిన 6 నెలల్లో నకిలీ మెడిసిన్ ఇంజక్షన్స్ సీజ్ చేసామన్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో నకిలీ మందులను తయారు చేసి హైదరాబాద్‌లో అమ్ముతున్నట్లు గుర్తించామన్నారు. ఉత్తర ఖాండ్, హిమాచల్‌ప్రదేశ్ కేంద్రంగా నకిలీ మందులు తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. అలా ఇతర రాష్ట్రాల నుండి కొరియర్, ఏజెంట్ల ద్వారా హైదరాబాద్‌కు దిగుమతి చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో 42 వేల మందులు షాప్‌లు ఉన్నట్లు తెలిపారు. నకిలీ మందులను తక్కువ ధరలకు విక్రయిస్తున్నారన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులపై నిఘా పెంచామన్నారు. గడిచిన ఆరు నెలల నుంచి మంచి ఫలితాలొస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. రోడ్డు రవాణా ద్వారా కొరియర్ చేస్తున్న ముఠాలను పట్టుకున్నామన్నారు. వారిని విచారిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్‌లో వచ్చే నకిలీ మందులపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. డ్రగ్ కంట్రోల్‌కి సంబంధించి ఒక వెబ్ సైట్ రూపొందించినట్లు తెలిపారు. ప్రజలు నకిలీ మందులు గుర్తించి తమకు సమాచారం అందించాలని కోరారు. తక్కువ ధరలకు మందులు ఇస్తున్నారని డిస్కౌంట్ల పేరుతో మోసపోకండని సూచించారు. ఎలాంటి సమాచారం ఉన్నా వెబ్ సైట్ లోని టోల్ ఫ్రీ నంబర్ కి కాల్ చేయాలని తెలిపారు.

## టిఎస్పీఎస్సీ చైర్మన్ ఎంపికపై దృష్టి సారించిన ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి**

పదవి కోసం 50మంది, సభ్యుల కోసం 321 మంది దరఖాస్తు చేసుకున్నారు. చైర్మన్ నియామకం కోసం సీఎస్ శాంతి కుమారి, న్యాయశాఖ కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శితో కూడిన స్క్రీనింగ్ కమిటీ సమావేశమై దరఖాస్తుల్ని పరిశీలించారు. చైర్మన్ పదవి కోసం మహేందర్ రెడ్డితో పాటు ఓ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మరో రెండు నెలలలో పదవి విరమణ చేయనున్న ఐఏఎస్ అధికారి పేర్లను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే యూపీఎస్సీ తరహాలో టిఎస్పీఎస్సీ ప్రక్షాళన చేస్తామని విద్యార్థులకు, నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. దీంతో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే టిఎస్పీఎస్సీపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి పెట్టారు. టిఎస్పీఎస్సీలో ప్రతీ పరీక్ష పారదర్శకంగా నిర్వహించాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా చైర్మన్‌గా ఎవర్ని నియమిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. గతంలో ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో టీఎస్పీఎస్సీపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. అలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పరీక్షలను పారదర్శకంగా కట్టుదిట్టంగా నిర్వహించాలని భావిస్తోంది ప్రభుత్వం. మొత్తానికి గవర్నర్ ఆమోదానికి సిఫారసు చేసిన ఆ సింగిల్ నేమ్ ఎవరిదన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# భారత్‌కు తిరిగి చైనా పెట్టుబడులు!

ఒక వార్త, రెండు రకాల స్పందనలు. భారత్ చైనా సరిహద్దులు శాంతియుతంగా ఉండేట్లయితే చైనా పెట్టుబడులపై అమలు చేస్తున్న తనిఖీలను భారత్ సులభతరం చేయవచ్చని మన పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య అభివృద్ధి (డిపిఐఐటి) కేంద్ర శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ చెప్పినట్లు, నాలుగేండ్లనాటి ఆంక్షల ఎత్తివేతకు ఇది సూచిక అని జనవరి 18వ తేదీన రాయిటర్స్ ఇచ్చిన వార్తకు అంతర్జాతీయ, జాతీయ మీడియా ఎంతో ప్రాధాన్యతనిచ్చింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక 54వ వార్షిక సమావేశాల్లో పాల్గొనేందుకు రాజేష్ కుమార్ సింగ్ వెళ్లారు. అక్కడ రాయిటర్స్ ప్రతినిధులతో మాట్లాడారు. ఈ వార్త చైనాతో సత్సంబంధాలు కోరుకొనే పౌరులు, లబ్ధి పొందాలని చూస్తున్న పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు ఆశలు రేకెత్తించేదైతే, కమ్యూనిస్టు, చైనా వ్యతిరేకులకు మింగుడుపడనిదే. అయితే వెంటనే ఏదో అయిపోతుందని అనుకోనవసరం లేదు గానీ నరేంద్ర మోడీ సర్కార్ మీద దేశీయ కార్పొరేట్ శక్తుల నుంచి వస్తున్న వత్తిడికి కూడా ఇది సూచికే. దిగుమతులను అనుమతించుతున్నట్లుగానే పెట్టుబడులను కూడా అంగీకరించక తప్పనట్లు కనిపిస్తోంది. 2020లో జరిగిన గాల్వన్ లోయ వివాదాల తరువాత మన సరిహద్దులలో ఉన్న దేశాల పెట్టుబడులను తనిఖీ చేయకుండా అనుమతించరాదంటూ కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఇవి పరోక్షంగా చైనా పెట్టుబడులను అడ్డుకొనేందుకే అన్నది స్పష్టం. ఎందుకంటే మన నుంచి తీసుకొనేవే తప్ప మరొక సరిహద్దు దేశమేదీ మనకు పెట్టుబడులు పెట్టే స్థితిలో లేదు. అనేక మంది నోటితుత్తర జనాలు చైనా వస్తువులను బహిష్కరించాలని పిలుపులు ఇచ్చినప్పటికీ మన దిగుమతిదారులు వాటిని ఖాతరు చేయకుండా రికార్డులను బద్దలుకొట్టి మరీదిగుమతులు చేసుకున్నారు. దానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి కూడా ఇచ్చింది. సరిహద్దు ఉదంతాల తరువాత రెండు దేశాల వాణిజ్యం 32% పెరిగింది. నాలుగేండ్లుగా చైనా పెట్టుబడులు, అంతకు ముందు ప్రతిపాదనలు ఏ మాత్రం ముందుకు సాగలేదు. 'ఒకసారి మా సంబంధాలు, సరిహద్దు సమస్యలు స్థిరపడితే మార్పు రావచ్చు. పరిణామాలు సక్రమంగా ముందుకుపోతే పెట్టుబడుల అంశంలోకూడా సాధారణ లావాదేవీలను పునరుద్ధరించవచ్చని నేను చెప్పగలను. సరిహద్దులను ఎవరైనా కొద్దికొద్దిగా ఆక్రమించుకుంటూ ఉంటే మనమేమీ చేయలేం, అటువైపు నుంచి పెట్టుబడులకు ఎర్రతివాచీ మర్యాదలు జరపలేము' అని రాజేష్ కుమార్ చెప్పారు. ఇటీవలి సంవత్సరాలలో విదేశీ పెట్టుబడుల విషయంలో ఒక అడుగు వెనక్కు వేసి ఆటంకాలను తగ్గించినట్లు చెప్పారు. 'గతేడాది కాలంగా ఎలాంటి ఉదంతాలు లేవు గనుక సాధారణ ఆశ కనిపిస్తోంది, పరిణామాలు స్థిరపడతాయి, మెరుగుపడతాయి అనుకుంటున్నాను. అమెరికా, ఆస్ట్రేలియాల్లో మాదిరి అన్ని దేశాలకు సంబంధించిన విదేశీ పెట్టుబడుల సమీక్షకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నాం, పెట్టుబడులకు స్వాగతం పలకాలనే పరిస్థితిని కొనసాగించాలని భారత్ కోరుకుంటున్నదని రాజేష్ కుమార్ చెప్పారు. 2020లో గాల్వన్ లోయలో జరిగిన పరిణామాల తరువాత చర్చ ల మీద చర్చలు కొనసాగుతున్నాయి. 2022లో రెండు సార్లు స్వల్ప ఘర్షణలు తప్ప ఎలాంటి అవాంఛనీయ పరిణామాలు జరగలేదు. చర్చలతో ఒక అవగాహనా కుదరలేదు. ఎవరి వైఖరికి వారు కట్టుబడి ఉన్నారు. ఎవరి జాగ్రత్తలు వారు తీసుకుంటున్నారు. మన వైపున 50 వేల మంది సైనికులు మోహరించి ఉన్నారు. వాస్తవాధీన రేఖ ఉల్లంఘనల గురించి పరస్పర ఆరోపణలు కూడా చేసుకున్నారు. రెండు వైపులా సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల నిర్మాణం, అభివృద్ధీ జరుగుతున్నది. గాల్వన్ ఉదంతాలకు ముందు కూడా వివాదాస్పద సరిహద్దు ప్రాంతాలలో చైనా సైనికులు మన వైపు చొచ్చుకురావడం, మనవారు అటువైపు వెళ్లడం జరిగినప్పటికీ చేతులతో నెట్టుకోవడం తప్ప ఆయుధాలను ఉపయోగించలేదు. సగటున ఏడాదికి ఐదు వందల సార్లు చైనీయులు అతిక్రమిస్తున్నట్లు మన అధికారులు గతంలో వెల్లడించారు. ప్రతి ఉదంతమూ మీడియాలో రాదు. 2015లో చైనా వైపు నుంచి 428 సార్లు అతిక్రమణలు జరగ్గా అవి 2019 నాటికి 663కు పెరిగాయి. మన వైపు నుంచి జరిగేవి చైనా వారు చెబుతారు తప్ప మనం చెప్పుకోం. నరేంద్ర మోడీ తొలిసారి ప్రధానిగా పదవి చేపట్టిన తరువాత జి జిన్‌పింగ్ మన దేశాన్ని తొలిసారి సందర్శించనున్న తరుణంలో 2014లో సెప్టెంబరు 16న లడఖ్ తూర్పు ప్రాంతంలోని చుమార్ గ్రామ సమీపంలో చైనా ఒక రోడ్డు నిర్మిస్తుండగా అది తమ ప్రాంతమంటూ మన సైనికులు అడ్డుకొన్నారు. ప్రతిగా దానికి సమీపంలోని డెప్చోక్ వద్ద నిర్మిస్తున్న కాలువ పనులను చైనా మిలిటరీ అడ్డుకుంది. ఇలా రెండు దేశాల దళాలు 16 రోజుల పాటు మోహరించి తిష్ట వేశాయి. చివరికి ఉన్నత స్థాయి చర్చల తరువాత ఉభయ పక్షాలూ వెనక్కు తగ్గాయి. రోడ్డు నిర్మాణాన్ని చైనా విరమించుకుంటే దానికి ప్రతిగా మన దేశం పరిశీలక కేంద్రాన్ని కూల్చివేసేందుకు, బంకర్ల నిర్మాణాన్ని నిలిపి వేసేందుకు అంగీకరించింది. తరువాత 2015లో లడఖ్ ఉత్తరప్రాంతంలోని బర్టసే అనే గ్రామం వద్ద చైనా మిలిటరీ నిర్మించిన ఒక పరిశీలన కేంద్రాన్ని ఇండోటిబెటన్ సరిహద్దు పోలీసులు కూల్చివేశారు. దాంతో చైనా మిలిటరీ రాగా పోటీగా మన సైనికులు కూడా వెళ్లడంతో వారం రోజు వివాదం తరువాత ఇరుదేశాల స్థానిక మిలిటరీ అధికారులు సర్దుబాటు చేశారు. తరువాత రెండు దేశాల మిలిటరీల మధ్య పరస్పర విశ్వాసాన్ని పాదుకొల్పేందుకు పన్నెండు రోజుల పాటు సంయుక్త మిలిటరీ విన్యాసాలు జరిపారు. చైనా భూటాన్ మధ్య సరిహద్దు సమస్యలున్నాయి. వాటిలో డోక్లాం ఒకటి. ఆ ప్రాంతం మన దేశంలోని సిలిగురి కారిడార్‌కు దగ్గరగా ఉంటుంది. డోక్లాంలో చైనా మిలిటరీ రోడ్లు, తదితర నిర్మాణాలను చేపట్టడంతో అంతకు ముందు భూటాన్ చేసుకున్న ఒప్పందానికి అనుగుణంగా మన దేశం జోక్యం చేసుకొని చైనాను నిలువరించింది. 2017లో 73 రోజుల పాటు ఆ వివాదం కొనసాగింది. తరువాత సద్దుమణిగింది. 1962లో రెండు దేశాల మధ్య యుద్ధం జరిగినప్పటికీ తరువాత కాలంలో సంబంధాలను మెరుగుపరుచుకొనేందుకు సరిహద్దు వివాదం, చిన్నచిన్న ఘర్షణలు అడ్డం రాలేదు. కొంత కాలం ఎడముఖం పెడముఖంగా ఉన్నప్పటికీ సాధారణ సంబంధాలు ఏర్పడ్డాయి.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి ప్రభుత్వం

**– యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊట్కూరి సురేష్ గౌడ్**



ఆలేరు, జనవరి 23(తీన్మార్ న్యూస్): భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ మణిపూర్ నుంచి మొదలుపెట్టిన భారత్ జొడో న్యాయ్ యాత్ర ని అస్సాం రాష్ట్రానికి రానివ్వకుండా అక్కడి బిజెపి ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గు చేటు అని ఆలేరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊట్కూరి సురేష్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతదేశ పౌరులుగా దేశంలో ఎక్కడైనా స్వేచ్ఛగా తిరిగే హక్కును ప్రజాస్వామ్యం కల్పించిందన్నారు. అలాంటి భారత దేశంలో రాహుల్ గాంధీ శాంతియుతంగా చేస్తున్న భారత్ జొడో న్యాయ్ యాత్ర నుఅడ్డుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నఅక్కడి బిజెపి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆ ప్రభుత్వం చర్యలను నిరంకుశ పాలనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ కర్రే అజయ్, జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ శివశంకర్, జిల్లా యూత్ నాయకులు పర్రె రమేష్, దడిగ అనిల్, సుంకరి విక్రం, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, సీనియర్ నాయకులు భాస్కర్, శాగంటి కృష్ణ, కొలనుపాక యూత్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండపల్లి మహేష్, రవి, మధు, పురమ భాస్కర్, ప్రవీణ్, జల్లి నాగరాజు, మధు, రవి, తోట రాము, ముద్దపాక వరప్రసాద్, మధు, శ్రీకాంత్, పాము శివ, తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ అమ్మవారిని సందర్శించిన స్థపతి శ్రీ వల్లీ నాయగం



వరంగల్, జనవరి 23(తీన్మార్ న్యూస్): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని దేవాదాయ ధర్మధాయ శాఖ స్థపతి శ్రీ వల్లి నాయగం సందర్శించారు. స్థపతి వెంట దేవాదాయ శాఖ ఈఈ శ్రీ దుర్గా ప్రసాద్, దేవాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీకాంతా రావు వున్నారు. ఆలయనికి విచ్చేసిన ప్రముఖులకు దేవాలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి శేషుభారతి, దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ప్రముఖులకు అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదం అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిఈఈ రమేశ్ బాబు, ఏఈఈ చందర్ రావు, సూపరింటెండెంట్ ఎం.వీరస్వామి, తదితరులు వున్నారు.

# నారా లోకేష్ జన్మదినం సందర్భంగా బ్రెడ్స్, పండ్లు పంపిణీ



గరిడేపల్లి, జనవరి 23(తీన్మార్ న్యూస్): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను హుజూర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ వైశాలలో రోగులకు పండ్లు , బెడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నల్గొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ నాడు కార్యకర్తల సంక్షేమ నీదిని ఏర్పాటు చేసి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడిన నాయకుడు లోకేష్ అని, నేడు ప్రజల సమస్యల పరిష్కారం కోసం యువగలం పాదయాత్రతో ప్రజలతో మమేకమైన నాయకుడు లోకేష్ అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది మాట్లాడారు ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లు లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి, హుజూర్ నగర్ పట్టణ గౌరవాధ్యక్షులు తమ్మిశెట్టి రాములు, హుజూర్నగర్ మండల పార్టీ అధ్యక్షులు కస్తాల కనకరత్నం, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వంశీ, హుజూర్నగర్ పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు చంద్రగిరి సాంబ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం





నేరేడుచర్ల, జనవరి 23(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ పై ప్రవేశ పెట్టిన అవిశ్వాస పరీక్ష నెగ్గినట్లు హుజూర్నగర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి ప్రకటించాడు. అవిశ్వాస తీర్మానం అనంతరం ఆయన విలేకర్ల సమావేశం లో మాట్లాడారు. మొత్తం 16 మంది సభ్యులు ఉ ండగా జయబాబు,ఎక్స ఫిషియో సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, శేరి సుభాష్ రెడ్డి లు గైర్ హాజరయ్యారు. మిగిలిన 13 మంది హాజరు కాగా వారు అనుకూలంగా చేతులెత్తారు. దీంతో అవిశ్వాసం నెగ్గినట్లూ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు పంపినట్లు తెలిపారు. తరువాత చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఎన్నికల సంఘం కు కలెక్టర్ నివేదిక పంపిన తరువాత తేదీ ప్రకటిస్తామని తెలిపారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలోని వక్ఫ్ ఆస్తుల పై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి



ఆలేరు, జనవరి 23(తీన్మార్ న్యూస్): ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం భువనగిరి పట్టణంలోని దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవనంలో చర్చా గోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ న్యాయవాది సామాజికవేత్త ఎంఏ రహీం హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో కోట్లాది రూపాయల విలువగల వక్ఫ్ భూమి ఉందని కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల భూమి అన్యాకాంత మైపోతుందని వెంటనే జిల్లా యంత్రాంగం స్పందించి జిల్లాలోని వక్ఫ్ భూములపై సర్వే నిర్వహించి వాటికి హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలని అదేవిధంగా జిల్లాలో వక్ఫ్ భూమి ఎంత ఉందో శ్వేత పత్ర విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమాజంలో ఆర్థికంగా అట్టడుగు స్థాయిలో ఉన్న మైనార్టీల సామాజిక అవసరాలు తీర్చడం కోసం ఈ భూములను ఉపయోగించాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు జ్యుడీషియల్ హోదా కల్పించాలని జిల్లాలో మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం ఒకరోజు ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే నిర్వహించాలని సందర్భంగా ఆయన జిల్లా పరిపాలన యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి హాజరైన ఆవాస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లా ఏర్పడి దాదాపు ఏడు సంవత్సరాలు అయినప్పటికీ జిల్లాలో ఇప్పటివరకు వక్ బోర్డ్ కు సంబంధించిన జిల్లా కార్యాలయం ఏర్పాటు చేయలేదని సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడం వలన కోట్లాది రూపాయల విలువ గల భూమి అన్యాక్రాంతం అవుతున్నప్పటికీ దీని పరిష్కారం కోసం ఏ అధికారులను కలవాలని తెలియని దిక్కుతోచని స్థితిలో ప్రజలు ఉన్నారని అన్నారు. వెంటనే వక్ఫ్ బోర్డు కు సంబంధించిన ఒక జిల్లా అధికారిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ భూములను కాపాడడం కోసం మేనేజ్మెంట్ కమిటీలు ఏర్పాటు కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య, పట్టణ మైనార్టీ నాయకుడు ఇగ్బాల్ చౌదరి, సిపిఐ జిల్లా వర్గ సభ్యులు ఏషాల అశోక్ ఆవాజ్, జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ ఆవాజ్, జిల్లా గౌరవ అధ్యక్షులు నవ తెలంగాణ సిపిఎం పట్టణ నాయకులు కొలుపుల వివేక్, ఎస్కే లతీఫ్, జర్నలిస్టు ఎస్.కె హమీద్, ఎండి పాషా, ఎండి ముక్తార్, హుస్సేన్, ఎస్డి ఉమర్, ఎస్.కె ఇమామ్, ఎండి అజ్మత్, ఎండి ఖలీల్, ఎండి కాజం అహ్మద్, ఎండి గౌస్, ఎండి ఇబ్రహీం, ఎండి మదర్, ఎండి అఫాన్, అబ్దుల్ రహమాన్, ఎండి జలాల్, ఎండి మహబూబ్, ఎండి షబ్బీర్, యాదగిరిగుట్ట కోఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**– అందజేసిన సర్పంచ్ నవ్య శోభన్ బాబు**

ఆలేరు, జనవరి 23(తీన్మార్ న్యూస్): ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో ఉడుగుల రవి మరియు వడ్ల కొమరయ్య ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు పరామర్శించి ఒక్కొక్కరికి ఐదు వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్ల నరసయ్య, పండరి, కనకరాజు, నాగయ్య, సుధాకర్, ఉప్పలయ్య, గీర బోయిన కనకయ్య, మాజీ సర్పంచ్ ఉడుగుల రవి, శ్రీనివాస్, కృష్ణ, పరశురాములు, యాదగిరి, తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



రాజాపేట, జనవరి 23(తీన్మార్ న్యూస్): మండలంలోని జాల గ్రామానికి చెందిన చెవిటి ఉప్పలయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న గ్రామస్తులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ. 10000/– రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, ఉప సర్పంచ్ గంధముల నరసింహులు, వెటర్నరీ డాక్టర్ బర్మా రామచందర్, నాయకులు కొండం మహేందర్ రెడ్డి, ఠాకూర్, బీకాం సింగ్ ఠాగూర్, పున్ రాజ్ సింగ్, గుర్రాల బాల కనకయ్య, దొబ్బల గణేష్, కొండ ముత్యం రెడ్డి, కోటగిరి బాలచారి, కొల్లూరి ఆంజనేయులు, కొన్యాల రాంరెడ్డి, దొబ్బల కనకయ్య, సాయిలు, చంద్రయ్య, మురళి, బత్తుల పోచన్నపేట మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి



**– ఇంజ మహేష్ మాదిగ**

**– తహసిల్దార్ కి వినతిపత్రం అందజేత**

రాజపేట, జనవరి 23(తీన్మార్ న్యూస్): 26న గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఆఫీసులలో మరియు అన్ని గ్రామాల్లో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని రాజపేట తహసిల్దార్ కి ఎం ఈ ఎఫ్ రాజపేట మండల కన్వీనర్, ఇంజ మహేష్ మాదిగ, వినతి పత్రాన్ని అందజేశారు. రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి మనకు భారత రాజ్యాంగాన్ని అందించారు అని అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టని వారిపై చర్య తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జూకంటి ప్రవీణ్ కుమార్, వరకల తిరుపతి, గుమ్ముల ప్రభాకర్, బింగి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సెమినార్ నిర్వహించనున్న బర్రెలక్క



**– సెమినార్ వేదిక నాగర్ కర్నూల్ లో ఏర్పాటు**

**– అద్దంకి దయాకర్ ను ఆహ్వానించిన బర్రెలక్క**

హైదారాబాద్, జనవరి 23(తీన్మార్ న్యూస్): నిరుద్యోగుల మరియు మహిళల సమస్యలపై గొంతు విప్పి, పరిష్కార దిశగా అడుగులు వేస్తూ నిరుద్యోగుల సెమినార్ ను నాగర్ కర్నూల్ వేదికగా ఏర్పాటు చేశారు. ఈ సెమినార్ కి హాజరై నిరుద్యోగులు, మహిళల సమస్యలపై సెమినార్ లో ప్రస్తావించి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని, వాటి పరిష్కార దిశగా అడుగులు వేయడానికి కృషి చేయాలని, ఈ రోజు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అద్దంకి దయాకర్ ను ఆహ్వానించారు. అనంతరం దయాకర్ మాట్లాడుతూ ఈ సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చే బాధ్యత తీసుకుంటుందని, సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తానని హామీ ఇచ్చారు.

# పట్టభద్రులంతా విధిగా ఓటు దరఖాస్తు చేసుకోవాలి

## – జూకంటి ప్రవీణ్ కుమార్

రాజాపేట, జనవరి 23(తీన్మార్ న్యూస్): నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మంగళవారం రాజపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దామోదర్ ను కలిసి తన ఓటు దరఖాస్తు ఫారాలను సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నవంబరు1,2020 నాటికి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారందరూ ఓటు దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. పట్టభద్రులంతా విధిగా ఓటు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటు హక్కు వినియోగించుకున్నప్పటికీ ఇప్పుడు ఆ ఓటర్ జాబితా చెల్లదు కావున అర్హత కలిగిన పట్టభద్రులంతా ఫిబ్రవరి 6వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా గాని, ఆఫ్లైన్ ద్వారా గాని ఫారం–18 దరఖాస్తు చేసుకోవాలని ప్రవీణ్ కుమార్ పట్టభద్రులను కోరారు.




# యువతకు ప్రేరణ నేతాజీ

రామన్నపేట, జనవరి 23(తీన్మార్ న్యూస్): నేతాజీ సుభాష్ చంద్ర బోస్ స్వాతంత్ర్యం కోసం పోరాడాలి అనే లక్ష్యంతో తన ప్రతి మాటా ఓ తూటాలా ఉండడమే కాకుండా ప్రతి వ్యక్తిలోనూ స్వాతంత్యం కోసం పోరాడాలనే కాంక్ష రగిలించే విధంగా మీ రక్తాన్ని ఇవ్వండి మీకు నేను స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని యువతకు ప్రేరణ కల్పించిన గొప్ప జాతీయ నాయకుడని సామాజిక కార్యకర్త వేముల సైదులు అన్నారు. ఈ రోజు పరాక్రమ్ దివస్ మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి కార్యక్రమాన్ని కక్కిరేణి గ్రామంలో ఎర్రగడ్డ సెంటర్లో ఘనంగా పూలమాలలు అర్పించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి గొప్ప ధైర్యాన్ని ప్రదర్శించి మన దేశ అభ్యున్నతి కోసం రోజ పని చేద్దాం అంటూ, పరాక్రమ్ దివస్ సందర్భంగా దేశానికి ప్రాణాలర్పించిన దేశ సైనికులకు జోహార్లు అర్పిస్తూ యువతకు ప్రేరణ కలిగించే నేతాజీ సుబాస్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన వెంకటేష్, శివకుమార్, సత్యనారాయణ, నరేష్, నవీన్, సుధాకర్, అనిల్, విష్ణు, భరత్ చంద్ర, నరసింహ, బిక్షం, లింగయ్య సైదులు, శంకర్, ఆదినారాయణ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

## – విప్ బీర్ల ఐలయ్య



భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి జనవరి 23(తీన్మార్ న్యూస్): యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయం లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ఆలేరు, యదగిరిగుట్ట, మున్సిపాలిటీల పై ఆధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. అనంతరం అంశాలను మీడియా సమావేశం ధ్వారా తెలిపారు. యాదగిరిగుట్ట, ఆలేరు మున్సిపాలిటీ లో గత ప్రభుత్వం వల్ల అభివృద్ధి ఏమి జరగలేదన్నారు. యాదగిరిగుట్ట అభివృద్ధి జరిగిందని మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గొప్పలు చెప్పుకున్న మున్సిపల్ కోసం స్వంత భవనాలు లెవన్నారు. ఎలక్షన్స్ ముందు అలేరుకు 15కోట్లు, యాదగిరిగుట్టకు 25కోట్లను పేపర్ పైన అనుమతులు ఇచ్చి గాలికి ఒదిలేశన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తో జరిగిన రివ్యూ సమావేశంలో యాదగిరిగుట్ట అభివృద్ధి పై పలు నిర్మాణాలు, సమస్యల పై చర్చించమన్నారు. యాదగిరిగుట్ట పైకి ఆటోలు వెళ్లేలా చర్యలు చేపడుతున్నమన్నారు. యాదగిరిగుట్ట ఆలేరు, మున్సిపాలిటీలో నిధుల కొరత చాలా ఉందన్నారు. రెండు మున్సిపాలిటీలో ప్రతినెలా రెండవ తారీకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రెండు మున్సిపాలిటీల నిధుల మంజూరు కొరకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి నిధుల మంజూరు కి కృషిచేస్తామన్నారు. మున్సిపాలిటీలు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుధా హెమెందర్ గౌడ్, కౌన్సిలర్లు ముఖ్యర్ల మల్లేష్, మున్సిపల్ కమిషనర్ లు అజయ్, చక్రపాణి, ఏఈ లు శ్రీరామ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

## యువతకు స్ఫూర్తి సుభాష్ చంద్రబోస్
## మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

మహబూబాబాద్, జనవరి 23 (తీన్మార్ న్యూస్): భారతదేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటంతో మాతృ భూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలను మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నేతాజీ చిత్ర పటానికి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ జనన మరణాలు ఉంటాయి, కానీ జయంతే తప్ప వర్ధంతి లేని ఏకైక నాయకుడు సుభాష్ చంద్రబోస్ అని, భారతదేశాన్ని బంధీలుగా ఉంచే శక్తి ఈ భూమి మీద లేదని, నాకు రక్తాన్ని ఇవ్వండి నేను దేశానికి స్వాతంత్ర్యం తెస్తానాన్న సుభాష్ చంద్రబోస్ మాటలను యువత ఆదర్శంగా తీసుకోవాలని తస్లీమా అన్నారు. నేతాజీ స్థాపించిన భారత సైన్యంతో విముక్తి పొంది మనమందరం స్వేచ్ఛగా ఉండగలుగుతున్నామని, ఆయన నేటి సమాజానికి మార్గదర్శకమని తస్లీమా అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, యువకులు, రిజిస్ట్రేషన్ దారులు తదితరులు ఉన్నారు.



# నేషనల్ యూత్ వారోత్సవాలు

## – వ్యాసరచన పోటీలు నిర్వహన
## – బహుమతులు అందజేత



ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 23(తీన్మార్ న్యూస్): భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్రం నేషనల్ యూత్ వీక్ లో భాగంగా ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో బాల కార్మికులపై మరియు హెచ్ఐవి వ్యాధి పై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ వై కే ఎస్, మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు కైలాస అత్యధిక చిల్డ్రన్ ఫౌండేషన్ ఎయిడ్ ఆర్గనైజేషన్ మీరు సంయుక్తంగా బాణాపురం గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్లో బాల బాలికల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి విద్యార్థులకు వివరించి మరియు మహిళా భద్రత అంశాలు పై అవగాహన కల్పించి, బాలికలకి ఆటల పోటీలు కాబట్టి వాలీబాల్ కోకో నిర్వహించారు. విద్యార్థులతో బాల్య వివాహాలు నివారణ కు ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, వైస్ ప్రిన్సిపల్ ప్రేమ్ కుమార్, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రమీల, సమీన్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ సేవలు అద్వీతీయమ్

## వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని




హన్మకొండ, జనవరి 23 (తీన్మార్ న్యూస్): హన్మకొండ సుబేదారి లోని ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ ఆధ్వర్యంలో సంఘీభావ దినోత్సవం సంధర్భంగా వనం మహిళా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సంధర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ వనం మహిళా సహకార సంఘం సేవలు అద్వీతనీయమని అన్నారు. స్వచ్ఛందంగా హెల్త్ క్యాంపులు పెడుతూ, నిరుపేద మహిళలకు నిరంతరంగా సేవలు అందించడం చాలా హర్షణీయమని అన్నారు. ఇలాంటి సేవలు మరింతగా చేస్తూ మీ సంస్థ ముందుకు నడవాలని అన్నారు.






# ఆలేరు రిటైర్మెంట్ ఉద్యోగస్తుల యూనిట్ సమావేశం

రాజాపేట, జనవరి 23(తీన్మార్ న్యూస్): మండల కేంద్రమైన రాజాపేట లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్మెంట్ ఉద్యోగుల సంఘం ఆలేరు యూనిట్ స్థాయి సమావేశం మంగళవారం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆలేరు యూనిట్ తరపున అధ్యక్షులు చింతకింది మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యవర్గ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. లైఫ్ సర్టిఫికెట్లు, ఇన్ కం టాక్స్, నూతన సభ్యత్వం, ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేయించుట కొరకు, పెన్షనర్ల సమస్యలపై వివరంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎం. నరసింహారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు బల్ల దామోదర్, ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు, ఉపాధ్యక్షులు ఏ.యాదగిరి, కోశాధికారి వంగపల్లి మల్లేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు వంచ ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి వల్లాల మధుసూదన్, సలహాదారులు విశ్వం పట్ల బాల్ రెడ్డి, బిర్రు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



# వందల ఏళ్లుగా చెక్కు చెదరని చైనా గోడ..

ప్రపంచంలో ఏడు వింతల్లో ఒకటి గ్రేట్ వాల్ ఆఫ్ చైనా.. అత్యంత పొడవైన ఈ గోడ గురించి ప్రతి ఒక్కరికీ తెలుసు.. దీనిని 'గ్రేట్ వాల్ ఆఫ్ చైనా' అని కూడా పిలుస్తారు. ఈ గోడ మొత్తం పొడవు 8,850 కిలోమీటర్లు. ఈ గ్రేట్ వాల్ నిర్మాణ పనులు క్రీస్తుపూర్వం ఐదవ శతాబ్దంలో ప్రారంభమై 16వ శతాబ్దంలో ముగిశాయని చెబుతారు. అంటే ఈ గోడ ఎంత పాతదో అర్ధం చేసుకోవచ్చు.. ఈ గోడ శతాబ్దాలుగా ఠీవిగా నిలబడి ఉంది. ఇప్పుడు శాస్త్రవేత్తలు ఈ గోడ వేల సంవత్సరాలుగా ఇలా నిలబడటానికి కారణాన్ని కనుగొన్నారు. సైన్స్ అలర్ట్ నివేదిక ప్రకారం చైనా, అమెరికా, స్పెయిన్‌ల పరిశోధకులు ఇటీవల నిర్వహించిన ఒక సహకార అధ్యయనం చారిత్రక కట్టడాలపై బయోక్రస్ట్ ప్రభావాలకు సంబంధించి కొత్త చర్చకు దారితీసింది. నిజానికి లైకెన్లు, బ్యాక్టీరియా, శిలీంధ్రాలు, నాచులు, చిన్న మొక్కలతో కూడిన బయోక్రస్ట్‌లు ఖనిజ ఉపరితలాలపై పెరుగుతాయి. అయితే చారిత్రాత్మక ప్రదేశాల నిర్మాణ సమగ్రతకు ముప్పుగా పరిగణిస్తారు. ఈ జీవులు స్మారక చిహ్నాలకు ముప్పు కలిగిస్తాయా ..! లేదా రక్షిత కవచంగా పనిచేస్తాయా..! చారిత్రక నిర్మాణాల జీవితకాలాన్ని పెంచుతాయా అనే చర్చ ఎల్లప్పుడూ జరుగుతూనే ఉంది. నివేదికల ప్రకారం పరిశోధకుల బృందం గ్రేట్ వాల్ ఆఫ్ చైనాను సుమారు 600 కిలోమీటర్ల మేర సమగ్ర సర్వేను నిర్వహించింది. బయో క్రస్ట్‌లు పురావస్తు ప్రదేశాలను ప్రభావితం చేసే నిర్దిష్ట పరిస్థితులను అర్థం చేసుకోవడానికి పొడి వాతావరణం ఉన్న విభాగాలపై దృష్టి సారించింది. మట్టి నుండి ఇసుక, గులకరాళ్ళ పొరల వరకు నిర్మాణ సామగ్రిని అధ్యయనం చేసిన అధ్యయనంలో శుష్క ప్రాంతాలతో సహా వివిధ పర్యావరణ సవాళ్లకు గ్రేట్ వాల్ అనుకూలతను వెల్లడిస్తుంది. అయితే గోడలోని చాలా పాత విభాగాల్లో నేల మీద బయోక్రస్ట్ లు కనిపించాయని వెల్లడించారు. ఈ సూక్ష్మజీవులు పురాతన నిర్మాణాల సంరక్షణ లేదా క్షీణతకు దోహదం చేస్తాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి.



# ముడవత్ మొత్య నాయక్ కి నివాళులు

## అర్పించిన కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

మంచాల, జనవరి 23(తీన్మార్ న్యూస్): మంచాల మండలం, ఆరుట్ల గ్రామ పంచాయితీ పరిధిలోని బుగ్గ తండలో ఆరోగ్యంతో మృతి చెందిన ముడవత్ మొత్య నాయక్ మృత దేహం పై కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకుడు ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి పూలమాలలు వేసి నివళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఈ యొక్క కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాష, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కంబాలపల్లి బుగ్గ రాములు, గుడ్డి మల్ల చంద్రయ్య ముదిరాజ్, కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, అంతటి రాజు గౌడ్, మాదగోని జంగయ్య, ఎన్నుదుల సురేష్, సపవట్ లచ్చిరాం నాయక్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరమోని అశోక్ ముదిరాజ్, యండి అషర్, దసరమోనీ భాస్కర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు ఊరట


ఇస్లామాబాద్: ఫిబ్రవరిలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ పాకిస్థాన్ ముస్లింలీగ్ (ఎన్) అధ్యక్షుడు, ఆ దేశ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు భారీ ఊరట లభించింది. అల్ అజీజియా స్టీల్ మిల్లు అవినీతి కేసులో ఇస్లామాబాద్ హైకోర్టు ఆయన్ను నిర్దోషిగా ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం తీర్పు వెలువరించింది.

వచ్చే ఎన్నికల్లో గెలిచి నాలుగోసారి ప్రధానిగా చేపట్టాలని ఆశతో ఇటీవల స్వదేశానికి తిరిగివచ్చిన షరీఫ్‌కు ఈ తీర్పు ఉపశమనంగా మారింది. మూడు పర్యాయాలు పాకిస్థాన్ ప్రధానిగా పనిచేసిన నవాజ్ షరీఫ్‌కు అల్ అజీజియా అవినీతి కేసులో శిక్ష పడింది. 2001లో సౌదీ అరేబియాలో తన తండ్రి స్థాపించిన స్టీల్ మిల్లుతో తనకు ఎలాంటి సంబంధం లేదని నిరూపించడంలో విఫలం కావడంతో ఆయనకు అవినీతి నిరోధక న్యాయస్థానం 2018 డిసెంబర్‌లో ఏడేళ్ల పాటు జైలు శిక్ష, భారీ జరిమానా విధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వైద్య చికిత్సల నెపంతో ఆయన కొన్నేళ్లుగా లండన్‌లోనే ఉండిపోయారు. ఈ ఏడాది అక్టోబర్‌లోనే ఆయన తిరిగి స్వదేశంలో కాలుమోపారు.

# వందల ఎకరాల
# లతీఫ్ సాహెబ్ గుట్ట భూములు గయాబ్....!

- ఆ భూముల్ని మనమే రక్షించుకోవాలి
- ముస్లిం సోదరులు మెలుకోవాలి
- యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ జిల్లా అధ్యక్షుడు
- మహమ్మద్ నజీర్





నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 23(తీన్మార్ న్యూస్): వందల ఎకరాల భూములు గయాబ్ అవుతున్నాయని, ఆ భూముల్ని రక్షించుకునే బాధ్యత మనదేనని, ముస్లిం సోదరులు మేలుకోవాలని యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అన్నారు. ఇంకెన్నాళ్లు ప్రశ్నించకుండా ఉంటారని, మనం ప్రశ్నించకపోతే ఇంకెవరు ప్రశ్నిస్తారని అన్నారు. వేల కోట్ల రూపాయల విలువైన వందల ఎకరాల గుట్ట భూముల్ని రక్షించుకుందామని, నోటీసులతోనే సరిపుచ్చుతున్న అదికారులు ఇకనైనా క్రొత్త ప్రభుత్వం చర్యలు తీసుకుంటాదేవో వేచిచూడాలి. అనాదిగా అనగా స్వాతంత్రానికి పూర్వం స్వాతంత్రం తరువాత కూడా ప్రభుత్వానికి చెందిన (వక్ఫ్ బోర్డుముస్లింల యొక్క) అతి పురాతన దర్గా మన లతీఫ్ సాబ్ దర్గా, ఈ దర్గా ఆస్తులు భూములు నాటి నుండి నేటి వరకు ప్రజలందరివి అనగా ముస్లింలకు చెందినవి. దీనికి మతవల్లీలు/ మూజావర్లు ముఖ్యంగా ఈనాందారులు /జాగిర్దారులు నాటి నుంచి నేటి వరకు ఎవ్వరూ లేరు.. ఈ దర్గా ఇప్పటికీ వక్ఫ్ బోర్డు డీఎం (డైరెక్ట్ మేనేజ్మెంట్) లోనే ఉన్నదన్నారు.

దర్గా దగ్గర అక్రమంగా తిష్ట వేసి తమ అయ్యా తాత జాగీర్లుగా చెప్పుకుంటూ భూముల అమ్ముకుంటున్న దర్గాకు ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు డూప్లికేట్ ముజావర్లని/ఇనాంధారులని & ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయల ఉర్సు ఆదాయాన్ని మింగుతున్న వాళ్ల అక్రమ ఉరుసు కమిటీని తరిమేద్దాం వేల కోట్ల విలువైన మన (ముస్లింల) సంపదను, ఆదాయాన్ని మనమే రక్షించుకుని, ఆ భూములను పేద ముస్లిం లకు పంచుదామన్నారు. మీకు తెలుసా మీ సంక్షేమం కోసం, మీ అభివృద్ధి కోసం, కేవలం మీ పిల్లల భవిష్యత్తు కోసం, మీ జాతి అభివృద్ధి కోసం, మీ కోసం మీ పూర్వీకులు ఒక్క నల్లగొండ పట్టణ పరిధిలోనే 1000( వేయి ) ఎకరాలు పైగా వేలాది కోట్ల రూపాయల విలువైన భూమిని ఆల్లా పేరట మీ కోసం, మీ పిల్లల భవిష్యత్తు కోసం, మీ అవసరాల కోసం వక్ఫ్ చేసి వెళ్ళారని గుర్తు చేశారు. ఇందులో ముఖ్యమైన నల్లగొండ నట్ట నడుమ ఉన్న కొన్ని వేలకోట్ల రూపాయల విలువైన లతీఫ్ సాబ్ గుట్ట భూములు (536 ఎకరాలు), అనేక వేల కోట్ల రూపాయల ఈ దర్గా ఆస్తి మీ




అమూల్యమైన విలువైన భూ సంపద అన్నారు. వేలాది కోట్ల రూపాయల ఈ భూమి కేవలం మీ అవసరాల కోసం అనగ ముస్లింల విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ధార్మిక కార్యక్రమాలు ఇతర సంక్షేమ కార్యక్రమాలకి ఉపయోగించవలసి ఉంటుంది.(చట్టం కూడా అదే చెబుతుంది) ఈ భూములు మీ అందరి అమూల్యమైన కోట్లాది రూపాయల ఆస్తులు అన్న సంగతి మీకు తెలుసా?? ఇది ప్రభుత్వ పరంగా 100% నల్లగొండ ముస్లింలకు చెందిన వేలాది కోట్ల రూపాయల విలువ గల వందల ఎకరాల భూములకు చెందిన ముస్లిం జాతి సంపద ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు & ఇది ఎవరు కాదనలేని తిరుగులేని వాస్తవం ప్రపంచంలో ఎవ్వరు కాదనలేని విషయమన్నారు. మరి ఇన్ని వేల కోట్ల రూపాయల విలువగల వందల ఎకరాల భూముల్ని తమ అయ్యా, తాత జగీర్లుగా తమ అక్రమ ఉరుసు కమిటి ద్వారా పబ్లిసిటీ చేసుకుంటూ దర్గా కు సంబంధం లేని వ్యక్తులు తిష్ట వేసి రాజకీయ అండ చూసుకొని, ప్రశ్నించిన వారిపై దాడులకు చేయడం విడ్డూరమ న్నారు. మరి ఇన్ని వేలాది కోట్ల రూపాయల విలువ గల వందల ఎకరాలు మీ భూములను ఏ రాబందులు ఎత్తుకేల్లాయి అని ప్రశించారు. రాజకీయ రాబందుల విలాసాలకు, విందులకు, పసందు లకు కరిగిపోయయా? లేక డూప్లికేట్ గాళ్ల ..వాళ్ల అక్రమ ఉరుసు కమిటీ మాయ మాటలు నమ్మి వాళ్ల సొంత ఆస్తులని ఉర్సు కమిటీ పబ్లిసిటీ నమ్మి కొని మోసపోయి.. అనునిత్యం బెదిరింపులకు, దౌర్జన్యాలకు .. భయపడుతూ..కూలీ నాలీ చేసుకునే రెక్కాడితే డొక్కాడని పేద అమాయక ప్రజల ఆక్రమణలకు కు వందల కోట్ల విలువైన కొండలు కరిగిపోయయా..?

నిజాల నిగ్గు తేల్చేందుకు.. అక్రమాల గుట్టు రట్టు చేసేందుకు.. ముస్లింల జాతి సంపాదనను వందల కోట్ల విలువైన ఆస్తులును తమ అయ్యా, తాత జాగీరులుగా చెప్పుకుంటు నీసిగ్గుగా అమ్ముకుంటు న్న డూప్లికేట్ గాళ్ల భరతం పట్టేందుకు కదలి రావాలన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరి, రాజకీయ అండ చూసుకొని విర్రవీగుతూ భూముల ఆమ్ముకుంటూ కోట్లాది రూపాయల విలువైన దర్గా స్థలాలని కిరాయిలకిస్తూ, మీ భూములపై ,మీ ఆస్తులపై అక్రమ పెత్తనం చేస్తున్న వెర్రి వెంగళప్పలను తరిమికొడదాం..!! తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి & నల్లగొండ ముస్లింల ఆశాజ్యోతి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు చెప్పినట్లు నల్లగొండ పట్టణంలో "మార్పును" మొదలుపెడదాం...మన ( ప్రభుత్వ వక్ఫ్ బోర్డు) భూముల్లో గత ప్రభుత్వ అండ చూసుకొని చేసిన., నేటికీ చేస్తున్న అరాచకాలను అంతం చేద్దామని, అన్యాయాలను ప్రశ్నిద్దామని, వేల కోట్ల విలువైన భూములను కాపాడకుందామని పిలుపునిచ్చారు.



యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ జిల్లా అధ్యక్షుడు - మహమ్మద్ నజీర్

## సిఈఐఆర్ తో ఫోన్ రికవరీ చేసిన బొమ్మలరామారం పోలీసులు



బొమ్మలరామరం, జనవరి 23(తీన్మార్ న్యూస్): గత సంవత్సరం జూన్ లో యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలం, మల్యాల గ్రామానికి చెందిన సాయి కిరణ్ తన ఫోన్ పోయింది అని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా విచారణ చేపట్టిన బొమ్మలరామారం పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలో ఫోను ఉన్నదని గుర్తించి ఫోన్ ను రికవరీ చేసి బాధితుడైన సాయి కిరణ్ కి బుధవారం బొమ్మలరామారం ఎస్సై శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఉదయ్, జనార్ధన్, సిబ్బంది, పాల్గొన్నారు.

## టిపిసిసి రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలి



హైదారాబాద్, జనవరి 23(తీన్మార్ న్యూస్): ఈ నెల 25న హైదరబాద్ ఎల్బి స్టేడియంలో జరిగే టిపిసిసి రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 25 వ తేదిన హైదరాబాద్ ఎల్బి స్టేడియం లో మధ్యాహ్నం 2 గంటలకు టిపిసిసి రాష్ట్ర స్థాయి సదస్సు ఏర్పాటు చేశారని, టిపిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే సదస్సుకు ముఖ్య అతిథిగా ఏఐసిసి అద్యక్షులు మల్లి కార్జున్ ఖార్గే మరియు టిపిసిసి నాయకులు పాల్గొననున్నారు. ఈ సదస్సులో ప్రతి నియోజకవర్గం నుండి కార్పోరేటర్లు, మండల పార్టీ అద్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు, డివిజన్ అద్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూత్ అద్యక్షులు మరియు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న టిపిసిసి నాయకులు ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## పాఠశాలల అభివృద్ధికి 5 అంశాలతో కార్యాచరణ



మంథని, :పాఠశాలల అభ్యున్నతికి అయిదు అంశాలను ప్రధానంగా తీసుకుని జిల్లా స్థాయి యంత్రాంగంతో కలిసి పంచసూత్రాల అమలు దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని కలెక్టర్ ముజామిల్ఖాన్ పేర్కొన్నారు. కృత్యాధార బోధనతో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయు లకు సూచించారు. మంథని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి వల్లే తొలిమెట్టు కార్యక్రమం విజయవంతమైందన్నారు. అందరం ఆత్మసాక్షిగా పట్టుదలతో పని చేస్తే పాఠశాలల పరిస్థితి మరింత మెరుగవుతుందన్నారు. తద్వారా భవిష్యత్తులో నాణ్యమైన సమాజం నిర్మితమవుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం పాఠశాలల్లో స్థితిగతులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి, వసతులు, విద్యార్థుల ప్రతిభ, ప్రదర్శనలపై కలెక్టర్ అడిగి తెలసుకున్నారు కలెక్టర్ ముజామిల్ఖాన్ మంథని పర్యటన అనంతరం తిరుగు ప్రయాణంలో కమాన్పూర్ నుంచి పెద్దపల్లి వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో ముచ్చటించారు. మహిళలతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వ 'మహాలక్ష్మి' పథకం ఎలా ఉందని ఆరా తీశారు. ఆర్టీసీ కల్పిస్తున్న వసతులు ఎలా ఉన్నాయి? బస్సులు సమయానికి వస్తున్నాయా? ఏమైనా ఇబ్బందులున్నాయా? అని అడిగారు. ప్రభుత్వం కల్పించిన ఉచిత ప్రయాణ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రయాణికులకు అసౌకర్యాలు కలగకుండా, సాఫీగా ప్రయాణం సాగేలా సహకరించాలని, సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాలని కండక్టర్కు సూచించారు.

## అరకొర వసతి.. ఆపై జీఎస్టీ



వేములవాడ: దక్షిణ కాశీగా పేరొందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి వస్తుంటారు. వీరిలో ఎక్కువగా పేదలు ఉంటారు. అలాంటి వారు వసతి కోసం అద్దెకు తీసుకునే ఆలయ వసతి గదులపై ఇటీవల 12 శాతం జీఎస్టీ విధించడంతో భక్తులపై అదనపు భారం పడుతోంది. ఈ నెల 4 నుంచి ఆలయ అద్దె గదులకు జీఎస్టీ కలిపి అద్దె వసూలు చేస్తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజన్న ఆలయానికి ప్రతి ఆది, సోమ, శుక్రవారాల్లో భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల్లో చాలా వరకు ఇక్కడ వసతి గదుల్లో రాత్రి బస చేసి మరుసటి రోజు రాజన్నను దర్శించుకోవాలని వస్తుంటారు. ఇలాంటి వారికి వసతి గదులు లేక ఆలయ పరిసరాలు, ఓపెన్ స్లాబ్, మెట్ల ప్రాంతాల్లో, వారు వచ్చిన వాహనాల్లో నిద్రిస్తుంటారు. ఆలయానికి చెందిన వసతి గదులున్నప్పటికీ వేల సంఖ్యలో వచ్చే వారికి అవి ఏ మాత్రం సరిపోవడం లేదు. ఒక వేళ అద్దె గదులు లభించినప్పటికీ పెరిగిన జీఎస్టీతో కలిపి అద్దె చెల్లించడం భక్తులపై మరింత ఆర్థిక భారం పడుతుందని ఆందోళన చెందుతున్నారు. ఇదే అదనుగా ప్రైవేటు అద్దె గదుల నిర్వాహకులు కూడా ఇష్టారాజ్యంగా అద్దెలు పెంచి భక్తులను నిలువుదోపిడీ చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.రాజన్న ఆలయానికి ఏటా రూ.100 కోట్లకు పైగా ఆదాయం వస్తున్నప్పటికీ భక్తులకు సరిపడా వసతి గదుల కొరత వెంటాడుతోంది. ఆలయంలో భక్తులకు కావాల్సిన సౌకర్యాల కల్పనలో దేవాదాయశాఖ, వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (వీటిఏడీఏ) అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలున్నాయి. ప్రస్తుతం ఆలయానికి 435 వసతి గదులు, మరో 12 సూట్లు ఉన్నాయి. స్వామివారి దర్శనానికి వేలల్లో వచ్చే భక్తులకు ఇవి ఏ మాత్రం సరిపోవడం లేదు. అదనంగా నిర్మించాలనే ప్రతిపాదనలు ఉన్నా ఏళ్లుగా కార్యరూపం దాల్చడం లేదు. ఆలయానికి చెందిన వసతి గదులు కొన్ని శిథిలం కావడంతో వాటి తొలగింపునకు అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఇందులో శ్రీరాజేశ్వరపురం, శివపురం, శంకరపురంలోని వసతి గదులను తొలగించాలని ప్రతిపాదించి, వీటిలో శ్రీరాజేశ్వరపురం వసతి గదులను ఇప్పటికే తొలగించారు. మిగతా రెండింటిలో గదులు కేటాయించడం లేదు. దీంతో గదుల కొరత మరింత పెరిగింది. మరోవైపు ఉన్న గదులకు జీఎస్టీ విధించడంతో భక్తులపై భారం పడుతుంది.

## వంట గ్యాస్ వినియోగదారులకు ఈకేవైసీ

భగత్నగర్,:వంట గ్యాస్ కనెక్షన్ కలిగిన వినియోగదారులు ఈకేవైసీ చేసుకోవాలని ఎల్పీజీ కంపెనీలు ప్రకటించడంతో వినియోగదారులు బారులు తీరుతున్నారు. గ్యాస్ కనెక్షన్ ఎవరి పేరుపై ఉంది..

అది వాళ్లు వాడుతున్నారా, లేదా? ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారా? అనే వివరాలు తెలుసుకునేందుకు కంపెనీలు ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయి. ఈ ప్రక్రియకు ఎలాంటి గడువులేదని పేర్కొంటున్నా.. ప్రజలు గ్యాస్ ఏజెన్సీల కార్యాలయాల ముందు బారులు తీరుతున్నారు. అధికారంలోకి వచ్చాక వంట గ్యాస్ సిలిండర్ రూ.500కు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయం విధితమే. రాయితీ సిలిండర్ ఇచ్చేందుకే ఈకేవైసీ తీసుకుంటున్నారనే వదంతులు జోరుగా ప్రచారం కావడంతో పెద్ద ఎత్తున గ్యాస్ ఏజెన్సీకి వస్తున్నారు. కంద్ర ప్రభుత్వ ఆదేశాలతో గ్యాస్ డీలర్లు లబ్ధిదారుల నుంచి



ఈకేవైసీ సేకరిస్తున్నారు. వినియోగదారులు ఏజెన్సీకి ఆధార్, గ్యాస్ కనెక్షన్ వివరాలతో వెళ్తే.. డీలర్లు యజమాని వేలిముద్ర, లేదా ఐరిస్ తీసుకుంటారు. ఈ విధానానికి చివరి తేదీ అంటూ ఏదీ లేదు. రాష్ట్ర ప్రభుత్వ రాయితీకి సంబంధించిన మార్గదర్శకాలు ఇప్పటి వరకు మాకు రాలేదు.

## 'గనుల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం'

కోల్బెల్ట్,: బొగ్గు గనుల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్ తెలిపారు. ఒకటో గనిలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ద్వార సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా రాజేందర్ హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, సింగరేణిలో పేరుకపోయిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గతంలో గుర్తింపు సంఘంగా ఉన్న తెబొగకాసం కార్మికుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే ఆసుపత్రులను ఆధునీకరించి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మారుస్తామన్నారు. భూగర్భ గనులను ప్రారంభించి, ఉద్యోగావకాశాలు మెరుగు పర్చుతామన్నారు. కార్మికులందరికీ సొంత ఇంటి పథకం కింద 250 గజాల స్థలం, రూ.20లక్షల వడ్డీ లేని రుణం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. గడియారం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో బ్రాంచి ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య, రఘుపతి, రమేశ్, రాజయ్య, శంకర్, తదితరులున్నారు.

# శ్రీరాంసాగర్ జలాలపైనే ఆశలు



మోతె : రోజురోజుకు అడుగంటుతున్న భూగర్భజలాలతో ఆయకట్టేతర ప్రాంతంలో అన్నదాతకు యాసంగి పంటల సాగుపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. వర్షాభావంతో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద జలాశయంలో నీళ్లులేక వానాకాలం పంట అరకొరే సాగైంది. దీంతో ఇక్కడ యాసంగిపై ఆశలు సన్నగిల్లి నానాటికీ తీసికట్టుగా మారుతున్న నేపథ్యంలో ఆయకట్టేతర ప్రాంతాల్లోనూ యాసంగి సాగుపై పెట్టుకున్న ఆశలు ముందుకు సాగేలా కనిపించడం లేదు. అయినా ఆశతో ఆయకట్టేతర ప్రాంతంలో చెరువులు, బోర్లు, బావుల కింద ఇప్పటికే నార్లుపోసి వరి పొలాల్లో సాగుకు రైతులు సమాయాత్తమయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాలకు శ్రీరాంసాగర్ జలాలు యాసంగి సీజన్‌కు ఆశాదీపంగా మారనున్నాయి. నానాటికి అడుగంటుతున్న భూగర్భజలాల పెంపునకు యాసంగి సీజన్‌లో ఎస్సారెస్పీ కాల్వల్లో గోదావరి జలాలు పారిస్తే కర్షకులకు ఒకింత ఊరట కలగనుంది. ఏటా యాసంగి సీజన్‌లో తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలకు ఎస్సారెస్పీ జలాలు సమృద్ధిగానే పారుతున్నా చివరి ఆయకట్టున ఉన్న కోదాడ నియోజకవర్గంలోని మోతె, మునగాల, నడిగూడెం మండలాలకు ఎప్పుడూ అరకొరగానే అందుతున్నాయి. ఈసారి ఇలా అరకొరగా వచ్చినా ఇక్కడ పూర్తిస్థాయిలో పంటల సాగుకు వనరులైన చెరువుల్లో జల నిల్వలు, బావులు, బోర్లలో భూగర్భజలాలు పెరిగి యాసంగి పంట బయటపడేందుకు ఉపకరిస్తాయని ఇక్కడి రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. శ్రీరాంసాగర్ 71 డీబీఎం ప్రధాన కాల్వ పరిధిలో ఉన్న ఈ మూడు నియోజకవర్గాల్లోని మైనరు, పిల్ల కాల్వలు యాసంగికి పూసిపారితే ఈ ప్రాంతాలు ఆయకట్టును తలదన్ననున్నాయి. ప్రధాన కాల్వ పరిధిలోని 36ఎల్, 22ఎల్ కాల్వల ద్వారా నియోజకవర్గంలోని మోతె, మునగాల, నడిగూడెం మండలాల్లో పరోక్షంగా సుమారు 36వేల ఎకరాల్లో సాగు కళకళలాడనుందనే అభిప్రాయాన్ని ఆయా ప్రాంతాల రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి జిల్లాతో పాటు కోదాడ నియోజకవర్గానికి అతి సన్నిహితుడు కావడంతో ఈసారి సాగునీటి కరవు తీరుతుందని రైతులు ఆశలు పెట్టుకున్నారు. బయ్యన్నవాగు జలాశయంలో ప్రస్తుతం 0.48 టీఎంసీ నీటినిల్వ లభ్యత ఉంది. ప్రభుత్వం ఆదేశాలిచ్చి 71 డీబీఎం కాల్వకు నీటిని విడుదల చేస్తే యాసంగికి మోక్షం లభించనుంది. ఈ నియోజకవర్గాలకు ప్రస్తుత ప్రభుత్వం యాసంగి సీజన్‌కు శ్రీరాంసాగర్ ద్వారా సాగునీటి విడుదలపై తేల్చకున్నా రైతులు ఇప్పటికే ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారు. ఇది చేతికి అందాలంటే శ్రీరాంసాగర్ రెండో దశ కాల్వల ద్వారా వారబందీ పద్ధతిలో గోదావరి జలాలను అందించాలని రైతులు కోరుతున్నారు. కాల్వల్లో నీటి విడుదల విషయమై ప్రభుత్వం నుంచి ఇంకా ఉత్తర్వులు అందలేదని ఎస్సారెస్పీ ఏఈ లింగయ్య తెలిపారు. ఆదేశాలొస్తే ప్రణాళిక ప్రకారం వారబందీ పద్ధతిలో కాల్వలకు నీటి విడుదల జరుగుతుందన్నారు.

# ఈ-కేవైసీ కోసం గ్యాస్ వినియోగదారుల పాట్లు



సూర్యాపేట : అసలైన గ్యాస్ వినియోగదారులను గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గృహ గ్యాస్‌ను బుకింగ్ ద్వారా తీసుకుని అధిక ధరకు విక్రయిస్తూ వ్యాపారాలు చేసుకుంటూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రతి వినియోగదారుడికి గ్యాస్ లభించాలన్న సంకల్పంతో ఈ-కేవైసీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీని ద్వారా అర్హులను గుర్తించడంతోపాటు గ్యాస్ అక్రమ రవాణాను అరికట్టేందుకు సులువు అవుతుందని అధికారులు వెల్లడిస్తున్నారు. అంతేకాకుండా లబ్ధిదారులోంచి మృతులను తొలగించవచ్చని పేర్కొంటున్నారు. సూర్యాపేట జిల్లాలోని 26 గ్యాస్ ఏజెన్సీలలో మొత్తం 3,66,374 కనెక్షన్లు ఉన్నాయి. కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన రూ.500లకే గ్యాస్ సిలిండర్ హామీ నెరవేరుస్తోందని, ఇందుకు ఈ-కేవైసీ అవసరమనే ఊహాగానాలతో ప్రజలు గ్యాస్ ఏజెన్సీల ముందు బారులు తీరుతున్నారు. ఈ-కేవైసీ చేసుకుంటేనే రాయితీ వర్తిస్తుందనే వదంతులు వెలువడటంతో వినియోగదారులు ఏజెన్సీల వద్ద ఆధార్ కార్డుతో నిరీక్షిస్తున్నారు. ఈ-కేవైసీ కోసం వేలిముద్రల నమోదు తప్పనిసరి. ఎవరి పేరు మీద గ్యాస్ కనెక్షన్ ఉంటుందో.. వారే ఏజెన్సీల వద్దకు వెళ్లి తమ వేలిముద్ర వేసి తమ చరవాణి నంబరును అనుసంధానం చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలనుకునే రాయితీ గ్యాస్‌కు.. ఈ-కేవైసీతో సంబంధం లేదని ఏజెన్సీల నిర్వాహకులు స్పష్టం చేస్తున్నా... వినియోగదారులు ఊరుకోవడం లేదు. రాయితీ గ్యాస్ పథకం వర్తిస్తుందో లేదో అనే అపోహలతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భారత్, హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీల ముందు మంగళవారం పెద్ద ఎత్తున వినియోగదారులు బారులుతీరారు. రాయితీ గ్యాస్ దుర్వినియోగం కాకుండా నిజమైన లబ్ధిదారులను గుర్తించడం, జాబితా నుంచి మృతులను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-కేవైసీ కార్యక్రమం రూపొందించింది. వినియోగదారులు అపోహలు నమ్మి ఏజెన్సీల వద్ద బారులు తీరొద్దు. దీని కోసం నాలుగు నెలల గడువు ఉంది. అవసరం మేరకు గడువు పెంచే అవకాశం ఉంది. లబ్ధిదారులు తొందరపడి బారులు తీరి సమయాన్ని వృథా చేసుకోవద్దు.

# క్రీడల సముదాయం నిర్మాణానికి ఏర్పాట్లు



భువనగిరి:భువనగిరి పట్టణానికి క్రీడా స్టేడియం కాంప్లెక్స్ మంజూరైంది. భువనగిరి పట్టణానికి మల్టీ పర్పస్ స్పోర్ట్స్ స్టేడియం కాంప్లెక్స్‌ను మంజూరు చేయాలని మాజీ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గతంలో కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆయన విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం మల్టీపర్పస్ స్పోర్ట్స్ స్టేడియం కాంప్లెక్స్‌ను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. కాంప్లెక్స్ నిర్మాణాల కోసం భూమిని సేకరించి, డీపీఆర్‌ను సమర్పించాలని కోరింది. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, కలెక్టర్ హన్మంతు కె.జెండగె పట్టణ శివారులోని గూడూరు, ముత్తిరెడ్డిగూడెం పరిధిలోని భూములను పరిశీలించారు. నాలుగు రోజులుగా రెవెన్యూ, క్రీడాశాఖ అధికారులు పట్టణ భూములను పరిశీలించినప్పటికీ పట్టణ శివారులోని ముత్తిరెడ్డిగూడెం సమీపంలోని భూమిని ఎంపిక చేసినట్లు తెలిసింది. మల్టీపర్పస్ స్పోర్ట్స్ స్టేడియం కాంప్లెక్స్ నిర్మాణానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ముత్తిరెడ్డిగూడెం గ్రామ సమీపంలోని సర్వే నంబర్ 259లో పది ఎకరాల భూమని నిర్మాణాలకు కేటాయించనున్నారు. భూమి కేటాయింపు జరిగిన వెంటనే డీపీఆర్‌లను తయారు చేయనున్నారు. డీపీఆర్ అంచనాల మేరకు ప్రతిపాదిత నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయనుంది. ప్రస్తుతం జిల్లా పరిధిలో అథ్లెటిక్స్, ఖోఖో, వాలీబాల్, హాకీ, కబడ్డీ క్రీడాకారులు ఉన్నారు. ఆయా క్రీడల్లో ఇప్పటికే జిల్లా క్రీడాకారులు పలు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి మంచి ఫలితాలను సాధించారు. స్పోర్ట్స్ స్టేడియం కాంప్లెక్స్‌లో ఆయా క్రీడల కోర్టులతో పాటు ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, హ్యాండ్‌బాల్, షూటింగ్, ఆర్చరీ, బాక్సింగ్, క్రికెట్ క్రీడా మైదానంతో పాటు భారీ స్టేడియంలు నిర్మాణం కానున్నాయి. ఇండోర్ స్టేడియం నిర్మాణంతో టేబుల్ టెన్నిస్, బాల్ బ్యాడ్‌మెంటెన్, షటిల్, జూడో, తైక్వాండో కోర్టుల నిర్మాణాలు జరగనున్నాయి. స్విమ్మింగ్ పూల్‌తో పాటు స్టేడియం నిర్మాణంతో క్రీడాకారులు తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో సాధన చేసే అవకాశం లభించనుంది. సదుపాయాలు అన్ని ఉండటంతో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించుకునే అవకాశం కలగనుంది. దీంతో ఈ ప్రాంతం క్రీడా గ్రామంగా వెలసిల్లనుంది.

# విద్యుత్తు బకాయిలు రూ.90 కోట్లు

### - ప్రభుత్వ శాఖలే అధికం



జగిత్యాల: జిల్లాలో విద్యుత్తు శాఖకు బకాయిలు కలవరపెడ ుతున్నాయి. అత్యధికంగా ప్రభుత్వ శాఖలకు చెందిన బిల్లులు పేరుకుపోవడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. జిల్లాలో దాదాపు రూ.100 కోట్ల వరకు బకాయిలు పెండింగ్ ఉండగా అందులో రూ.90 కోట్లకు పైగా ప్రభుత్వశాఖలకు సంబంధించినవి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. కొత్త ప్రభుత్వంలో శాఖల వారీగా చెల్లింపులు చేస్తే సమస్య ఉత్పన్నం కాదని అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలో అన్ని కేటగిరిల విద్యుత్తు కనెక్షన్లు 504,093 ఉండగా కేటగిరి-1కు సంబంధించి 321,776 ఉన్నాయి. కమర్షియల్ 36,526, వ్యవసాయానికి 133,880 కనెక్షన్లు ఉన్నాయి. అత్యధికంగా లిఫ్టు ఇరిగేషన్ కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించినవి రూ.75.37 కోట్ల బకాయిలు ఉన్నాయి. పథకం ఏర్పాటు చేసినప్పటి నుంచి నిధులు విడుదల చేయకపోవటంతో బకాయి పేరుకుపోయింది. పంచాయతీరాజ్ శాఖలో రూ.11.05 కోట్లు ఉండగా, విద్యాశాఖలోని పాఠశాలలు, కార్యాలయాలు కలుపుకొని రూ.1.35 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. రెవెన్యూశాఖకు సంబంధించి రూ.52 లక్షలు, వైద్యశాలలు రూ.81 లక్షలున్నాయి. పోలీస్‌శాఖలో రూ.93 లక్షలు ఉన్నాయి. వీటితో పాటు గ్రామ పంచాయతీల బిల్లులు కూడా రూ.9.9 కోట్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యుత్తు బకాయిలపై సమీక్ష నిర్వహించిన నేపథ్యంలో పాత బకాయిలు విడుదల చేయొచ్చనే ఆలోచనలో అధికారులున్నారు.

# తపాలా ఉద్యోగుల సమ్మె బాట




ఆలేరు,:గ్రామీణ తపాలా ఉద్యోగులు (జీడీఎస్) తమ సమస్యల సాధనకు సమ్మె బాట పట్టారు. ఫలితంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తపాలా బట్వాడా సేవలు నిలిచాయి. సమ్మె విషయమై గతంలోనే సంబంధిత ఉన్నతాధికారులకు పలు పర్యాయాలు పత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. గతంలోనూ ప్రభుత్వ పరంగా ఇచ్చిన కొన్ని హామీల్లోనూ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోక పోవడంతో తిరిగి సమ్మెకు పూనుకున్నారు. ముఖ్యంగా ఈసారి కమలేశ్ చందర్ కమిటీ సిఫారసు అంశాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని తదితర డిమాండ్లతో తపాలా ఉద్యోగులు సమ్మెకు దిగారు. ఆల్‌ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ ఐకాస కమిటీగా ఏర్పడి నిరవధిక సమ్మెకు దిగాయి. జీడీఎస్‌ల ద్వారా దేశవ్యాప్తంగా తపాలాశాఖకు 80 శాతం పైగా లాభాలను ఆర్జించి పెడుతున్నప్పటికీ తమ సమస్యల పరిష్కారంలో, ఇచ్చిన హామీల అమలులో వివక్ష చూపుతోందని జీడీఎస్ ఉద్యోగులంటున్నారు. కాగా జీడీఎస్‌లు చేపడుతున్న సమ్మెతో ఉపాధిహామీ కూలీల చెల్లింపులు, ఉత్తరాల బట్వాడా, డిపాజిట్లు, విత్‌డ్రాలు, సుకన్య సమృద్ధియోజన లాంటి సేవలకు అంతరాయం ఏర్పడనుంది. ఉద్యోగులకు ప్రభుత్వపరంగా ఆరోగ్య సదుపాయం లేదు. 65 సంవత్సరాల వయసులో ఉద్యోగ విరమణ అనంతరం శాఖపరంగా ఎలాంటి పింఛన్ సదుపాయం ఉండదు. సెలవులు లేకపోగా (మహిళా ఉద్యోగులకు మినహా), అత్యవసర పనులకు వెళ్లాల్సివస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని వెళ్లాల్సిందే. ఒక్కో బీపీఎం రూ.లక్షల్లో ఆసరా, ఉపాధికూలీ చెల్లింపులు, ఇతర డిపాజిట్ల రూపేనా స్వంత రక్షణ చేపట్టుకోవాల్సిందే. దురదృష్టవశాత్తు అనుకోని విపత్తు జరిగినా సదరు ఉద్యోగే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగ నియామక ప్రక్రియ చేపడుతున్నప్పటికీ, ఉద్యోగభద్రత, వేతనం ఇతర సదుపాయాలు ఆ స్థాయిలో ఉండటంలేదు.

# అధ్వానంగా మరుగుదొడ్ల నిర్వహణ




మిర్యాలగూడ :విద్యా సంవత్సరం ప్రారంభంలో విస్తృత ప్రచారం చేసే అధికారులు.. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో మాత్రం దారుణంగా విఫలమవుతున్నారు. ప్రధానంగా ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్ల సమస్య తీవ్రత కారణంగా అనేక మంది విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటేనే ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా బాలికలు.. వీరిలోనూ కౌమార దశలోని బాలికలైన ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థినుల ఇబ్బందులు అనేకం. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు గతంలో ప్రత్యేకంగా స్కావెంజర్లు ఉండేవారు. నూతన పంచాయతీరాజ్ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల పారిశుద్ధ్య పనులు స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు, పురపాలికలు చేపట్టాలనే నిబంధన విధించారు. ఈ సంస్థలు ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో పాఠశాలల్లోని మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్వహణ లేక భరించలేని దుర్వాసనకు తోడు శిథిలావస్థకు చేరుకున్నాయి. నల్గొండ జిల్లాలో పలు పాఠశాలల్లో మరుగుదొడ్లు లేకపోగా.. సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లోని పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉన్నప్పటికీ స్కావెంజర్లు లేక అపరిశుభ్రంగా తయారవుతున్నాయి. మరోవైపు అపరిశుభ్ర టాయిలెట్లు ఉపయోగించడంతో అనేక రోగాల బారిన పడాల్సి వస్తుందని.. ముఖ్యంగా బాలికలు తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. పలు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి తమ సొంత ఖర్చుతో ప్రత్యేకంగా స్కావెంజర్లను నియమించుకుని మరుగుదొడ్లు నిర్వహించుకుంటున్నారు. మరికొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. మిర్యాలగూడలోని గాంధీ పార్కు పాఠశాలలో పాత మరుగుదొడ్లు కూల్చివేయగా.. కొత్త వాటి నిర్మాణం పూర్తి కాలేదు. దీంతో ఉపాధ్యాయుల కోసం ఉన్న రెండు మూత్రశాలలను సుమారు 300 మంది బాలికలు సైతం ఉపయోగిస్తుండడంతో లైన్లలో నిలబడాల్సి వస్తుంది.

# మహాలక్ష్మి పథకం.. మహిళలకు వరం: కలెక్టర్



ఖమ్మం :రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరం లాంటిదని కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. ఖమ్మం నగరంలోని టీటీడీసీలో మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలపై స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను కేంద్ర బిందువుగా చేసుకొని మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. మహిళలు వంటింటికి పరిమితం కాకుండా సమాజంలో, ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యం కావాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో స్వయం సహాయక సంఘాల పాత్ర కీలకమని అభిప్రాయపడ్డారు. వయసు, ఆర్థిక తేడాలు లేకుండా మహిళలంతా ఉచితంగా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణం చేయవచ్చునని చెప్పారు. చేయూత కింద ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు వివరించారు. జిల్లాలోని టీహబ్‌లో 115 రకాల పరీక్షలు చేపడుతున్నారన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానాల్లో నమూనాలు సేకరించి టీహబ్‌కు పంపుతారని, పరీక్షల రిపోర్టులు ఎస్ఎంఎస్ రూపంలో వస్తాయని చెప్పారు. డీఆర్‌డీఓ ఎం.విద్యా చందన, ఆర్టీసీ ఆర్ఎం సీహెచ్ వెంకన్న, జిల్లా సంక్షేమ అధికారి సుమ, డీఎంహెచ్ఓ బి.మాలతి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమావేశంలో జాతీయ రహదారులు, నీటిపారుదల, మూడో రైల్వే లైన్ కోసం భూ సేకరణ, పనుల పురోగతిపై సమీక్షించారు. జాతీయ రహదారులకు సంబంధించి పరిహారం చెల్లింపులు పూర్తి చేయా లన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం కోసం భూసేకరణ, కాలువ తవ్వకం పనులు, రైతులకు పరిహారం చెల్లింపులు వేగవంతం చేయాలని సూచించారు. వసంబంధించి రేజర్ల, కిష్టారం, ఎర్రగుంటలో భూసేకరణ పూర్తి చేసి సింగరేణి సంస్థకు అప్పగించాలన్నారు. ఖమ్మం, కల్లూరు ఆర్డీఓలు గణేశ్, అశోక్ చక్రవర్తి, ఎన్‌హెచ్ఏఐ పీడీ దుర్గాప్రసాద్, రైల్వే శాఖ డిప్యూటీ సీఈ నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై
# పోరాటమే ప్రథమ కర్తవ్యం: కూనంనేని



ఖమ్మం :ప్రజా సమస్యలపై పోరాటమే ప్రథమ కర్తవ్యమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. అసెంబ్లీలో ప్రమాణ స్వీకారోత్సవం తర్వాత తొలిసారి ఖమ్మం వచ్చిన ఆయనకు సీపీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. నగరంలో భారీ ద్విచక్ర వాహన ప్రదర్శన చేపట్టారు. శ్రీశ్రీ సర్కిల్ నుంచి రోటరీనగర్, ఇల్లెందు క్రాస్‌రోడ్డు, అంబేద్కర్ సెంటర్, మయూరిసెంటర్, కాల్వొడ్డు, ఎఫ్‌సీఐ గోదాము మీదుగా ఎంబీ గార్డెన్స్‌కు చేరుకునాక్నరు. జిల్లా న్యాయస్థానం వెలుపల ర్యాలీకి న్యాయవాదులు స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు. కూనంనేనిని మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగే శ్వరరావు సత్కరించారు. ఎంబీ గార్డెన్స్‌లో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అధ్యక్షతన విజయోత్సవ అభినందన సభలో కూనంనేని మాట్లాడారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ పొత్తులో భాగంగా కొత్తగూడెంలో పోటీ చేసి గెలుపొందానని, లక్షలాది మంది ప్రజల ఆకాంక్ష ఈ విజయం అని అభిప్రాయపడ్డారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్, సీపీఐ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా, టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు, తెదేపా ఖమ్మం పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు బీజీ క్లెమెంట్, చామకూరి వెంకన్న, సీపీఐ, సీపీఎం నాయకులు మహ్మద్ మౌలానా, దండి రమేశ్, కొండపర్తి గోవిందరావు, వై.విక్రమ్, సిద్ధినేని కర్ణకుమార్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఉర్సు ఉత్సవం



ఇల్లెందు,: హజరత్ నాగుల్‌మీరా మౌలా చాంద్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవం దర్గా నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో ఇల్లెందులో అంగరంగ వైభవంగా సాగింది. కులమతాలకు అతీతంగా భక్తులంతా ఉదయం 10 గంటలకు నంబర్-2 బస్తీలోని హజరత్ ఖాసీం దుల్హా దర్గా షరీఫ్ నుంచి దేవుడి విగ్రహాలను సత్యనారాయణపురం హజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గా షరీఫ్‌కు తీసుకెళ్లేందుకు జుల్సుగా బయలుదేరారు. డప్పు వాయిద్యాలు, మహిళల కోలాటాలు, కొమ్ము కళాకారులు నృత్యాలతో గుర్రపు బంగీలు, ఒంటెలపై అత్యంత వైభవంగా పట్టణంలో ప్రదర్శన సాగింది. దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు దేవుడికి సమర్పించే ప్రసాదాన్ని భుజాలపై దర్గాకు మోసుకెళ్లారు. పట్టణంలోని నంబర్-2 బస్తీ, పాతబస్టాండ్, జగదాంబసెంటర్, ఆంజబార్, కొత్తబస్టాండ్ మీదుగా సత్యనారాయణపురం దర్గాకు ఉత్సవం వెళుతున్న క్రమంలో పెద్ద ఎత్తున భక్తులు విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గుర్రాల విన్యాసాలు, కోయ నృత్యాలు, కేరళ డప్పులు అందరిని ఆకట్టుకున్నాయి. భక్తులంతాదర్గాకు చేరుకుని మాలిక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో పాల్గొనేందుకు పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, మహారాష్ట్ర తరలివచ్చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, తీర్థ ప్రసాదాలుఅందించారు. దర్గా కమిటీ తగు ఏర్పాట్లు చేసింది. పూజల్లో మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు. భద్రాద్రి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సతీమణి ప్రీతి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# నేత చెబితేనే నిత్యావసరాలు



సూళ్లూరుపేట: వారందరూ మూడు రోజులపాటు నీటిలోనే ఉన్నారు.. ఇళ్ల ముందు సైతం మోకాటి లోతు వరకు నీరు చేరింది. ఇళ్లల్లో నుంచి బయటకు రాలేకపోయారు. ఆ సమయంలో వారిని ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా పలకరించిన దాఖలాలు లేవు. ఆ తర్వాత కూడా వారు ప్రభుత్వ సాయానికి దూరమయ్యారు. నిత్యావసరాలకు అనర్హులయ్యారు. అదే పట్టణంలో భవంతుల్లో ఉండి.. ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనని, అధికార పార్టీ నేతలు, వాలంటీరు సిఫార్సు ఉన్నవారందరూ అర్హులయ్యారు. ఇది మన పాలకుల లెక్క. దానినే అర్హత ప్రమాణంగా చూపుతూ స్థానిక అధికారులు నిత్యావసరాలు పంపిణీ చేశారు. జిల్లా ప్రజలను మిగ్‌జాం తుపాను నాలుగు రోజులపాటు గడగడలాడించింది. ఇది గూడూరు, సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్లలోని తీర ప్రాంతంలో మరింతగా పంజా విసిరింది. ఆ ప్రాంత వాసులందరూ అతలాకుతలమయ్యారు. పూర్తిగా జనజీవనం స్తంభించింది. తీర ప్రాంతాల్లోని వారి ఇళ్ల చుట్టూ నీరు చేరింది. గత మంగళ, బుధవారాల్లో కొన్ని ప్రాంతాలు నీటిలోనే ఉన్నాయి. గురువారం నుంచి ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. ఆ తర్వాత రోజు నుంచి ప్రభుత్వ ఆదేశాల మేరకు పునరావాస కేంద్రాల్లోని వారిని ఇళ్లకు పంపుతూ రూ.వెయ్యి నుంచి రూ. 2,500 చొప్పున ఆర్థికసాయం అందించారు. ఆ తర్వాత ఇళ్లలో నీరు చేరిన వారందరికీ నిత్యావసరాలు ఇవ్వాలని ప్రభుత్వం తలచింది. ఆ మేరకు 25 కిలోల బియ్యం, కిలో నూనె, కందిపప్పు పంపిణీ చేశారు. ఈ నిత్యావసరాల పంపిణీలో అక్రమాలు చోటుచేసుకున్నాయి. నిజమైన బాధితులను తప్పించారు. అనర్హులను సైతం బాధితులుగా చూపి, నిత్యావసరాలు అందించారు. పలుచోట్ల నేతల సిఫార్సు ఉన్న వారికి, వాలంటీర్ల పరపతి ఉన్నవారికి అందాయి. సూళ్లూరుపేటలోని కొన్ని ప్రాంతాల్లోకి కాళంగి వరద చేరింది. వరద ముంపు లేని ప్రాంతాల వారికి సైతం నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఇందులో పెద్ద భవంతుల్లోని వారూ ఉన్నారు. పురపాలిక పరిధిలో వట్రపాళెం, సాయినగర్, మహదేవయ్యనగర్, సూళ్లూరు, పరమేశ్వరినగర్, గణపతినగర్, బాపూజీ కాలనీలోకి వరద వచ్చింది. మొత్తం 11 వార్డు సచివాలయాల పరిధిలో 6,500 ఇళ్లలోకి నీరు చేరినట్లు దస్త్రాల్లో నమోదు చేసి నిత్యావసరాలు అందించారు. ఇందులో అధికారపార్టీ నేతల సిఫార్సుతోపాటు వాలంటీర్ల పలుకుబడితో అనర్హులు అందుకున్నారు.

# ప్రాణాలు పోతున్నా సూచికలేవీ?

పుత్తూరు : పుత్తూరు మండలంలోని తడుకు నుంచి పరమేశ్వరమంగళం వరకు గత రెండు నెలల్లో జరిగిన ప్రమాదాల్లో 15 మంది మృత్యువాత పడ్డారు. పలువురు క్షతగాత్రులయ్యారు. ఈ ప్రమా దాలు ఆయా కుటుంబాల్లో శోకం మిగుల్చు తున్నాయి. పుత్తూరు బైపాస్ రోడ్డులోని కొండల చెరువు, పిళ్లారిపట్టు క్రాస్ రోడ్డు వద్ద నిత్యం ప్రమా దాలు జరుగుతున్నాయి. మండలంలోని తొరూరుకు చెందిన మాజీ సర్పంచి కృష్ణయ్య గ్రామం నుంచి భార్య నందకుమారితో కలిసి పుత్తూరుకు వస్తుండగా కొండ చెరువు వద్ద వాహనం ఢీకొనడంతో ఇద్దరూ మృత్యువాత పడ్డారు. నిత్యం ఇలా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వీటి నివారణకు పోలీసు యంత్రాంగం గాని, జాతీయ రహదారుల అభివృద్ధి అధికారులు గానీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఈనెల 2వ తేదీన పుత్తూరు పట్టణ సమీపంలోని ఈశలాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బ్రాహ్మణతాంగాల్‌కు చెందిన గణపతి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. పెళ్లీడుకొచ్చిన కుమారుడు మృత్యువాత పడడంతో



ఆ కుటుంబం రోదనలు మిన్నంటాయి. తడుకు వద్ద జరిగిన ప్రమాదంలో ఓ రైల్వే గుత్తేదారుల వద్ద పని చేస్తున్న కూలీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. జమ్మలమడుగు నుంచి తమిళనాడులోని పళ్లిపట్టుకు సిమెంటు లోడు దించి వెనుదిరిగి వెళ్తూ కేఎం అగ్రహారం వద్ద లారీ నిలిపి దుకాణంలో సిగరెట్ తీసుకోవడానికి దిగిన లారీ డ్రైవర్ రౌతాయ్(44)ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృత్యువాత పడ్డారు. కుటుంబసభ్యుల మృత్యువాతతో ఆ కుటుంబాలు కకావికలం అవుతున్నాయి


# సహకారానికి రెవెన్యూ గ్రహచారం



గూడూరు: సహకార పరపతి సంఘాల్లో రైతులకు రుణాలు దక్కడంలేదు. భూసర్వే చేపట్టిన గ్రామాల్లో రికార్డులు సొసైటీలకు అనుసంధానం కాక వన్‌బీలు రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అటు పంట రుణాలతోపాటు వ్యక్తిగత రుణాలకు సహకార సంఘాలు దిక్కుగా మారిన పరిస్థితుల్లో ఆరు నెలలుగా సమస్య తలెత్తింది. దీనిని సరిచేయడానికి అటు ప్రభుత్వం.. ఇటు సహకార శాఖ కసరత్తు చేయకపోవడంతో తిప్పలు తప్పడం లేదు. జిల్లాలో 32 వరకు సహకార బ్యాంకులున్నాయి. వీటి పరిధిలో ఏటా రూ. 1,098.21 కోట్ల రుణాలు ఇస్తున్నారు. ఇందులో పంట రుణాలు రూ. 183.41 కోట్ల మేర ఉంటున్నాయి. వీటిని ఏటికేడు రైతులు చెల్లించాల్సి ఉంది. ఇలా చెల్లించిన వారికి మాత్రమే సున్నా వడ్డీ పథకం అమలు చేస్తారు. రోజు గడిచినా ఏ రైతుకు వడ్డీ మాఫీ రావడంలేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతుండగా కొత్తగా రుణాలు తీసుకోవడానికి భూసర్వే పూర్తయిన గ్రామాల్లో వీలు లేకుండా పోయింది. తప్పని పరిస్థితుల్లో రైతులు ప్రైవేటు అప్పుల వైపు చూడాల్సి వస్తోంది. బ్యాంకులకు పరిధులు: బ్యాంకులు రుణాలు అందించడానికి పరిధులు ఏర్పాటు చేసుకున్నాయి. ఆరేడు గ్రామాలు కలిపి ఓ బ్యాంకు పరిధిలో దత్తతగా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో సహకార బ్యాంకులు వాటి పరిధిలో ఇదే పద్ధతి అమలు చేస్తున్నాయి. దీంతో రైతులు వారి పరిధిలోని బ్యాంకుల్లో రుణాలు తీసుకోవాల్సి వస్తోంది. తిరుపతి జిల్లాలోని 69 గ్రామాల్లో సర్వే పూర్తి చేయగా.. రెండో దశలో 208 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి రికార్డులు అందిస్తున్నారు. ఆయా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు సచివాలయల ద్వారా ఇస్తున్నారు. ఇవి అందుకున్న రైతులు సొసైటీల వద్దకు తీసుకెళితే మీ రికార్డులు మా వద్ద చూడటానికి వీలు లేదని ఆన్‌లైన్ ద్వారా రుణాలు ఇవ్వడానికి వీలు కాదని ఖరాకండిగా చెప్పేస్తున్నారు. దీంతో రైతులు అటు బ్యాంకులు చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. గూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఏటా రూ. 15.01 కోట్ల మేర రుణాలు రైతులకు అందజేస్తున్నారు. ఇందులో అగ్రభాగం పంట రుణాలు కాగా.. ఈ ఏడాది రికార్డులు సక్రమంగా లేని ఆరు గ్రామాల్లో పంట రుణాలు ఇవ్వడానికి వీలు లేని పరిస్థితి. కాగా ఇక్కడ రుణాలు తీసుకున్న రైతులు సున్నా వడ్డీ పథకానికి దూరం అవుతున్నారు.

# చేతికొచ్చిందేం లేదు.. చేయూత ఇవ్వండి

అనంతపురం:మా జీవితంలోనే ఇలాంటి దుర్భిక్ష పరిస్థితులు చూడలేదు. విత్తనం నాటిన నుంచి వర్షం జాడేలేదు. మొక్కల్లో పూత, కాయ కూడా రాకుండా పంటలు నిలువునా ఎండిపోయాయి. రైతాంగాన్ని బతికించండయ్యా అంటూ కేంద్ర కరవు బృందం ఎదుట రైతులు ఏకరవు పెట్టారు. అనంతపురం గ్రామీణం కందుకూరుకు చెందిన రైతు నారాయణప్ప ఎండిపోయిన కంది పంట పొలాన్ని సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్ ఆధ్వర్యంలో కేంద్ర వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి పంకజ్ యాదవ్, ఇతర సభ్యులు పరిశీలించారు. పంట సాగుపై రైతులతో ఆరా తీశారు. ఎకరాకు రూ. 15 వేల వరకు పెట్టుబడి పెట్టి, పూర్తిగా నష్టపోయామని నారాయణప్ప కరవు బృందం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అక్కడే రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఖరీఫ్‌లో ఐదెకరాల్లో రూ. 1.08 లక్షలు పెట్టుబడి పెట్టి వేరుసెనగ సాగు చేస్తే రూ. 20 వేలు చేతికొచ్చింది. రూ. 88 వేలు నష్టపోయా. హెక్టారుకు రూ. 17 వేలు పరిహారం ఇస్తామంటున్నారు. కనీసం పెట్టుబడి ఖర్చులన్నీ ప్రభుత్వం అందించి ఆదుకోవాలని చేతులెత్తి వేడుకున్నారు. చియ్యేడు రైతు త్రిలోక్‌నాయుడు మాట్లాడుతూ.. 'పదెకరాల్లో కంది సాగు చేస్తున్నా. వర్షం లేక నష్టపోయా. ఎరువు, పురుగు మందులతో పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. పండించిన పంటకు మార్కెటింగ్ సౌకర్యం లేదు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కాలువ తవ్వారు. చెరువులకు నీరివ్వలేదు. గ్రామాల్లో తాగునీటికి కష్టంగా ఉంది. పశు గ్రాసం లేక పాల దిగుబడి తగ్గిపోయింది. చేస్తే రూ. 20 వేలు చేతికొచ్చింది. రూ. 88 వేలు నష్టపోయా. హెక్టారుకు రూ. 17 వేలు పరిహారం ఇస్తామంటున్నారు. కనీసం పెట్టుబడి ఖర్చులన్నీ ప్రభుత్వం అందించి ఆదుకోవాలని చేతులెత్తి వేడుకున్నారు. చియ్యేడు రైతు త్రిలోక్‌నాయుడు మాట్లాడుతూ.. 'పదెకరాల్లో కంది సాగు చేస్తున్నా. వర్షం లేక నష్టపోయా. పంట సాగుకు బంగారం బ్యాంకుల్లో తాకట్టు పెట్టా' అంటూ వివరించారు. బృందం సభ్యులతో పాటు డీఏవో ఉ



మా మహేశ్వరమ్మ, డీడీహెచ్ రఘునాథరెడ్డి, ఏపీఎంఐపీడీ ఫిరోజ్, ఏడీఏ రవి, తహసీల్దారు విజయలక్ష్మి, ఏవో సాయిలక్ష్మి పాల్గొన్నారు. రెవెన్యూ భవన్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చేస్తే రూ. 20 వేలు చేతికొచ్చింది. రూ. 88 వేలు నష్టపోయా. హెక్టారుకు రూ. 17 వేలు పరిహారం ఇస్తామంటున్నారు. కనీసం పెట్టుబడి ఖర్చులన్నీ ప్రభుత్వం అందించి ఆదుకోవాలని చేతులెత్తి వేడుకున్నారు. చియ్యేడు రైతు త్రిలోక్‌నాయుడు మాట్లాడుతూ.. 'పదెకరాల్లో కంది సాగు చేస్తున్నా. వర్షం లేక నష్టపోయా. ఈ సందర్భంగా సత్వరం రూ. 329.82 కోట్లు కరవు సాయం అందించాలని కలెక్టర్ గౌతమి కోరారు. తొలుత శాఖల వారీగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. ఆ తర్వాత నష్టాలు, సాయంపై కంప్యూటర్ స్లైడ్స్ ద్వారా అధికారులు బృందానికి వివరించారు. 16 రకాల పంటలు సాగు చేశారని, మొత్తం 63 శాతం సాగు నమోదైందన్నారు. 2,35,408 రైతులకు సంబంధించి 2,12,025 హెక్టార్లలో పంటలు నష్టపోయారని తెలిపారు. ఒక్క వ్యవసాయ, ఉద్యానం కింద రూ. 20.18 కోట్లు సాయం చేయాలని అభ్యర్థించారు. పశు సంవర్ధక శాఖకు రూ. 1.74కోట్లు, గ్రామీణ నీటి సరఫరా కోసం రూ. 7.04 కోట్లు, పట్టణ నీటికి రూ. 2.72 కోట్లు, ఉపాధి పథకం కింద రూ. 116.52 కోట్లు ఇవ్వాలని కోరారు.

# అద్దె భవనాలు.. అరకొర సౌకర్యాలు

పెద్దపల్లి: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాల్లో కనీస వసతులు లోపించడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. చలి తీవ్రత పెరుగుతుండటంతో వణికిపోతున్నారు. నీటిని వేడి చేసే యంత్రాలు లేక విద్యార్థులకు చన్నీటి స్నానం తప్పడం లేదు. ఈ ఏడాదికి సంబంధించి దుప్పట్లు సరఫరా చేసినా ఇప్పటికీ పిల్లలకు చేరలేదు. దీంతో ఇంటి నుంచి తెచ్చుకున్న వాటితో కాలం వెళ్లదీస్తున్నారు. సొంత భవనాలు లేక అద్దె భవనాలే దిక్కయ్యాయి. జిల్లాలో 2 సమీకృత, 10 ప్రీమెట్రిక్, 6 పోస్టు మెట్రిక్ ఎస్సీ వసతిగృహాల్లో మొత్తం 1,432 మంది విద్యార్థులున్నారు. 6 ప్రీమెట్రిక్, 8 పోస్టు మెట్రిక్ బీసీ వసతిగృహాల్లో 1,203 మంది, 2 ఎస్టీ వసతి గృహాల్లో 100 మంది ఉన్నారు. 6 పోస్టు మెట్రిక్ ఎస్సీ వసతిగృహాలకు గాను 4 చోట్ల, 6 బీసీ వసతిగృహాలు అద్దె భవనంలో కొనసాగుతున్నాయి. గురుకులాల ఏర్పాటుతో ఏటికేడు విద్యార్థుల సంఖ్య తగ్గుతుండగా సమీకృత వసతిగృహాల్లో సమస్యలపై విద్యార్థులు ఆందోళన బాట పడుతున్నారు. ఈ ఏడాది మెస్‌ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు ఇప్పటివరకు అందలేదు. జిల్లాలోని పలు వసతిగృహాల్లో కిటికీలకు తలుపుల రక్షణ లేకపోవడంతో చలి కొరికేస్తోంది. మరోవైపు దోమలు దాడి చేస్తున్నాయి. మూత్రశాలలు లేవు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా మారాయి. ప్రహరీ సక్రమంగా లేకపోవడంతో పిల్లలకు రక్షణ కరవైంది. ఎస్సీ వసతిగృహాలకు నాసిరకమైన మంచాలు, పరుపులు పంపిణీ చేయడంతో దెబ్బతింటున్నాయి. బీసీ వసతిగృహాలకు మంచాలు అందక నేలపైనే పడుకుంటున్నారు. మంథని సమీకృత బాలుర వసతిగృహంలో 105 మంది విద్యార్థులుంటున్నారు. సొంత భవనమే అయినా పూర్తి స్థాయిలో వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విద్యార్థులుండే పైన గదుల్లో మరుగుదొడ్లను కొద్ది నెలలుగా శుభ్రపరచడం లేదు. తలుపుల కింది భాగంలో రంధ్రాలు పడ్డాయి. విద్యార్థుల గదుల్లో నాలుగు లైట్లకు ఒక్కోటి



మాత్రమే ఉన్నాయి. పంకాలు సరిగ్గా పని చేయడం లేదు. విద్యుత్తు బోర్డులు పగిలిపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. వసతిగృహం బయట నిల్వ చేసిన చెత్తను 15 రోజులుగా మున్సిపాలిటీ సిబ్బంది తీసుకెళ్లడం లేదు. భోజనం సరిగ్గా వడ్డించడం లేదంటూ గత ఆగస్టు 15న విద్యార్థులు పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద ధర్నా చేయగా అప్పటి నుంచి మెనూ సక్రమంగా అమలు చేస్తున్నారు. అప్పట్లో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు సంరక్షకులను సస్పెండ్ చేశారు. ఆ తర్వాత గోదావరిఖని, కమాన్‌పూర్ వసతిగృహాల వార్డెన్లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. వారు చుట్టపు చూపుగా వస్తుండటంతో పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ కరవైంది. ధర్మారంలోని బీసీ బాలుర వసతిగృహంలో ధర్మారంతో పాటు పాలకుర్తి, గొల్లపల్లి మండలాలతో పాటు 80 మంది విద్యార్థులుంటున్నారు. రెండేళ్ల కిందటి వరకు స్థానిక ఎస్సారెస్పీ స్థలంలోని రేకులషెడ్లలో వసతిగృహాన్ని నిర్వహించారు. ఇబ్బందులు ఎదురవుతుండటంతో ప్రధాన రహదారి పక్కన అద్దె భవనంలోని ఒకటో అంతస్థులోకి తరలించారు. దుప్పట్లు, కార్పెట్లు అందించారు. అయిదేసి మరుగుదొడ్లు, స్నానాల గదులున్నాయి. అద్దె భవనం కావడంతో ఆట స్థలం లేదు.

# ప్రయాణికులు పెరిగి.. ఆదాయం తగ్గి..




కరీంనగర్ : తెలంగాణ సర్కార్ మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సు (ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు)ల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణించే వెసులుబాటు కల్పించింది. రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయడానికి అవకాశం ఇచ్చింది. ఈ నెల 9 నుంచి అమల్లోకి వచ్చిన ఈ విధానంతో బస్సుల్లో మహిళల సంఖ్య పెరగగా, రెగ్యులర్ ఆదాయం మాత్రం తగ్గింది. కరీంనగర్ రీజియన్‌లో ఈనెల 10, 11 తేదీల్లో ఆర్టీసీ బస్సులు 7 లక్షల కిలోమీటర్లు తిరగగా 7.93 లక్షల ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరారు. రూ. 2.16 కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. ప్రతి సోమవారం సాధారణంగా 3 లక్షలకు పైగా బస్సుల్లో ప్రయాణిస్తుండగా రూ. 2 కోట్లకు పైగా ఆదాయం సమకూరేది. కానీ అతివలకు ఉచిత ప్రయాణం కల్పించిన తర్వాత ఈ సోమవారం ప్రయాణికుల సంఖ్య పెరిగి.. ఆదాయం తగ్గింది. సాధారణ రోజుల్లో కూడా 2.50 లక్షల మంది బస్సుల్లో వెళ్తుండగా రూ. 1.50 కోట్ల వరకు ఆదాయం వచ్చేది. ప్రయాణికులు పెరుగుతున్నా సంస్థకు నిత్యం నగదు రూపంలో వచ్చే ఆదాయం మాత్రం రూ. 60 లక్షల వరకు తగ్గుతుందని అధికారులు అంటున్నారు. మహాలక్ష్మి పథకం అందుబాటులోకి మహిళలకు ఉచిత ప్రయాణం నేపథ్యంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు సామర్థ్యానికి మించి వెళ్తున్నాయి. ప్లాట్‌ఫాంపై పది నిమిషాలు కూడా నిలవడం లేదు. పల్లెవెలుగుల్లోనూ అధికంగానే ఉంటున్నారు. రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచితే మరింత మెరుగైన సేవలతోపాటు సర్కార్ ఆశయం నెరవేరుతుందని ప్రయాణికులు అంటున్నారు. కరీంనగర్ రీజియన్‌కు మరో వంద బస్సులు అదనంగా ఇవ్వాలని స్థానిక అధికారులు ఉన్నతాధికారులను అడిగినట్లు సమాచారం. పెరిగిన ప్రయాణికులకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. వారు ఇబ్బందులు పడకుండా చూస్తున్నాం. అందరి సహకారంతో రానున్న రోజుల్లో ఇదే ఒరవడిని కొనసాగిస్తాం.


# సర్కారు బడులకు సౌర వెలుగులు

మెట్‌పల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో సౌర విద్యుత్తు యూనిట్ల ఏర్పాటుకు విద్యాశాఖ సంకల్పించింది. నాబార్డుకు చెందిన గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులతో సౌర యూనిట్లు ఏర్పాటు చేయాలని పునరుత్పాదక ఇంధన సంస్థ(టీఎస్ రెడ్కో)కు బాధ్యతలు అప్పగించింది. ఇందుకోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 646 పాఠశాలలను ఎంపిక చేశారు. సౌర విద్యుత్తు యూనిట్లు ఏర్పాటైతే పాఠశాలల్లో విద్యుత్తు బిల్లుల సమస్య తీరనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఏటా విద్యుత్తు ఛార్జీల భారం తప్పడం లేదు. ప్రభుత్వం పాఠశాలలకు మంజూరు చేసిన నిధుల్లో ఎక్కువ శాతం బిల్లుల చెల్లింపునకు వెచ్చిస్తున్నారన్న వాదనలున్నాయి. పైగా తరగతి గదుల్లో మన ఊరు-మన బడిలో భాగంగా బల్బులు, పంకాలు బిగించారు. అంతేకాకుండా డిజిటల్ విద్యలో భాగంగా కంప్యూటర్లు, ఇంటరాక్టివల్ ప్యానళ్లను సైతం అమర్చారు. పాఠశాల నీటి అవసరాలకు బోరు మోటారుకు విద్యుత్తు అవసరం ఉంటుంది. దీంతో నెలనెలా వచ్చే విద్యుత్తు బిల్లులు కట్టలేక, సకాలంలో గ్రాంటు విడుదల కాక బకాయిలు పేరుకుపోతున్నాయి. బిల్లుల భారం తగ్గించాలనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయంగా పాఠశాలల్లో సౌర విద్యుత్తును అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటు అదర్శ, కస్తూర్బా, గురుకుల పాఠశాలల్లో సౌర విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విద్యార్థుల సంఖ్య, పాఠశాల అవసరాలను బట్టి కనిష్ఠంగా 2 కిలోవాట్ నుంచి గరిష్ఠంగా పది కిలో వాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఇందుకోసం ఒక కిలోవాట్‌కు రూ.లక్ష చొప్పున గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులను



వెచ్చించనున్నారు. అయిదేళ్ల నిర్వహణతో పునరుత్పాదక ఇంధన సంస్థ టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 2 కిలోవాట్లు, ఉన్నత పాఠశాలల్లో 5 కిలోవాట్లు, ఆదర్శ, కస్తూర్బా, గురుకుల పాఠశాలల్లో 10 కిలోవాట్ల సామర్థ్యం గల యూనిట్ల ఏర్పాటుకు నిర్ణయించారు. ఆదర్శ, కస్తూర్బా, గురుకుల పాఠశాలల్లో వసతి గృహాలు ఉండటం వల్ల విద్యుత్తు వినియోగం ఎక్కువగా ఉంటుంది. వీటిని పరిశీలించి అక్కడ ఎక్కువ సామర్థ్యం చేయనున్నారు. పాఠశాలల అవసరాలను బట్టి విద్యుత్తును వినియోగిస్తున్నారు. కొన్ని చోట్ల నెలనెలా బిల్లులు చెల్లించేందుకు గ్రాంటు లేక బకాయిలు పేరుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలో సౌర విద్యుత్తు యూనిట్ల ఏర్పాటుతో ఉపశమనం లభించనుంది. వీటి ఏర్పాటుతో విద్యుత్తు వినియోగానికి ఒక్క రూపాయి కూడా చెల్లించనవసరం లేకుండా పాఠశాలకు సరిపడా విద్యుత్తు వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. సౌర యూనిట్ల ఏర్పాటుతో పాఠశాలలకు విద్యుత్తు బిల్లుల సమస్య ఉండదని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# వెన్ను విరిచిన మిగ్‌జాం- పంటలకు అపార నష్టం



చిత్తూరు :ఎంతో వ్యయప్రయాసలతో సాగు చేసిన పంటలు వర్షాలతో దెబ్బతిన్నాయి. ప్రధానంగా జిల్లాలోని నగరి డివిజన్‌లో వరి, వేరుసెనగ, ఉద్ది పంటల సాగు చేపట్టారు. నష్టపోయిన విస్తీర్ణంలో 234 హెక్టార్లకే రాయితీ విత్తనం పంపిణీకి వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు పంపింది. వేరుసెనగ విత్తు 100 క్వింటాళ్లు, ఉద్దు విత్తు 3 క్వింటాళ్లు, నువ్వులు 9.5 క్వింటాళ్ల పంపిణీకి వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. ఎకరాకు రూ. 20-30 వేలు పెట్టుబడి వెచ్చించారు. అన్ని పంటలను కాపాడుకునేందుకు రైతులు ఎంతో శ్రమ పెట్టారు. ఎన్నో ఆశలతో సాగు చేస్తే వర్షార్పణం కావడంతో ఆర్థికంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 24 మండలాల్లో 137 గ్రామాల పరిధిలో 857 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి. 1613 మంది రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. అత్యధికంగా నింద్ర, విజయపురం, నగరి మండలాల్లో నష్టం వాటిల్లింది. వరి రైతులకు కోలుకోలేని నష్టం వాటిల్లింది. వర్షానికి పంట నష్టపోయిన విస్తీర్ణంలో 234 హెక్టార్లకే రాయితీ విత్తనం పంపిణీకి వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు పంపింది. వేరుసెనగ విత్తు 100 క్వింటాళ్లు, ఉద్దు విత్తు 3 క్వింటాళ్లు, నువ్వులు 9.5 క్వింటాళ్ల పంపిణీకి వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. ప్రభుత్వం నుంచి ఆమోదం రాగానే బాధిత రైతులకు రాయితీ విత్తనాలు అందజేస్తామని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఖరీఫ్‌లో సాగై దెబ్బతిన్న పంటల బాధిత రైతులకు రాయితీ విత్తు పంపిణీ లేనట్లే. నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందజేస్తామని అధికారులు పేర్కొంటున్నారు. కేవలం రబీలో సాగు చేపట్టి నష్టపోయిన రైతులకే రాయితీ విత్తు పంపిణీ చేయనున్నారు. రబీ సీజన్ వరి పంట దెబ్బతిన్న బాధితులకు వారి అభీష్టం మేరకు రాయితీ విత్తు అందజేయాలని రైతులు కోరుతున్నారు.

# కేఎల్ రాహుల్ వికెట్ కీపింగ్ చేయడు

## – రాహుల్ ద్రవిడ్

త్వరలో ఇంగ్లండ్‌తో జరుగబోయే టెస్ట్ సిరీస్‌లో కేఎల్ రాహుల్ వికెట్‌కీపింగ్ చేస్తాడా లేదా అన్న విషయమై భారత జట్టు హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ క్లారిటీ ఇచ్చాడు.

ఈ సిరీస్‌లో రాహుల్ వికెట్‌కీపింగ్ చేసేది లేదని ఖరాఖండిగా చెప్పాడు. రాహుల్ కేవలం బ్యాటర్‌గా మాత్రమే కొనసాగుతాడని తెలిపాడు. ఈ ఏడాది జరిగే టీ20 వరల్డ్‌కప్‌ను దృష్టిలో ఉంచుకుని, ఇంగ్లండ్ సిరీస్ ప్రారంభానికి ముందే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాడు. అందులో భాగంగానే జట్టులో అదనంగా ఇద్దరు వికెట్‌కీపర్లను ఎంపిక చేసినట్లు పేర్కొన్నాడు. ఇటీవలికాలంలో రాహుల్ ఫార్మాట్లకతీతంగా వికెట్‌కీపర్ బ్యాటర్‌గా రాణిస్తున్నప్పటికీ ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో మాత్రం ప్రయోగాలు చేయలేమని అన్నాడు. ప్రస్తుత ఇంగ్లండ్ పర్యటనలో భారత్ ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉన్నందున బ్యాటింగ్ పరంగానే రాహుల్‌పై అధిక భారం పడే అవకాశం ఉందని, అందుకే అతనిపై వికెట్‌కీపింగ్ భారాన్ని మోపే సాహసం చేయలేమని వివరణ ఇచ్చాడు. వికెట్‌కీపింగ్ బ్యాటర్ స్థానం కోసం కేఎస్ భరత్, ధ్రువ్ జురెల్ మధ్య పోటీ నెలకొందని, ఇద్దరిలో ఒకరికి అవకాశం ఇస్తామని తెలిపాడు. ఇద్దరూ అద్భుతమైన ఫామ్‌లో ఉండటంతో తుది జట్టులోకి ఎవరిని ఎంపిక చేయాలో అర్థం కావట్లేదని అన్నాడు. కాగా, ఇంగ్లండ్‌తో



తొలి రెండు టెస్ట్‌ల కోసం భారత సెలక్టర్లు రాహుల్‌తో కలిపి ముగ్గురు వికెట్‌కీపర్లను ఎంపిక చేశారు. రాహుల్‌పై అధిక భారం పడకూడదనే ఉద్దేశంతోనే సెలెక్టర్లు కేఎస్ భరత్, ధృవ్ జురెల్ స్టాండ్ బై కీపర్లుగా ఎంపిక చేశారు. కాగా, ఈ నెల 25 నుంచి హైదరాబాద్ వేదికగా భారత్–ఇంగ్లండ్ మధ్య తొలి టెస్ట్ జరుగనున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ కోసం ఇదివరకే హైదరాబాద్‌కు చేరుకున్న ఇరు జట్ల ఆటగాళ్లు ప్రాక్టీస్‌లో బిజీగా ఉన్నారు. టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి వ్యక్తిగత కారణాల చేత తొలి రెండు టెస్ట్‌లకు దూరం కాగా.. ఇంగ్లండ్ యువ ఆటగాడు హ్యారీ బ్రూక్ వ్యక్తిగత కారణాల చేత సిరీస్ మొత్తానికే దూరమయ్యాడు.

# 2023 మెన్స్ వన్డే జట్టును ప్రకటించిన ఐసీసీ

2023 వన్డేల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఆటగాళ్లను ఐసీసీ ఒక జట్టుగా ప్రకటించింది. ఈ ప్లేయింగ్ 11 లో టీమిండియా నుంచి రోహిత్ శర్మ, శుభమాన్ గిల్,విరాట్ కోహ్లీ, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ షమీలకు చోటు దక్కింది.

దక్షిణాఫ్రికా నుంచి క్లాసన్, మార్కో జాన్సెన్.. ఆస్ట్రేలియా నుంచి ఓపెనర్ ట్రావిస్ హెడ్, స్పిన్నర్ ఆడమ్ జంపా.. న్యూజిలాండ్ నుంచి డారిల్ మిచెల్ ఈ అరుదైన జాబితాలో చోటు సంపాదించుకున్నారు. రోహిత్ శర్మ ఈ జట్టుకు కెప్టెన్ గా ప్రకటించారు. 2023 సంవత్సరంలో రోహిత్ బ్యాటింగ్ తో పాటు, కెప్టెన్ గా సత్తా చాటాడు. 52 యావరేజ్ తో 1255 పరుగులు సాధించాడు.

గిల్ ఒక డబుల్ సెంచరీతో పాటు మొత్తం 1584 పరుగులు చేసాడు. నెంబర్ త్రీలో ఆసీస్ ఆటగాడు హెడ్ కు అవకాశం కల్పించింది. వరల్డ్ కప్ ఫైనల్లో ఈ ఆసీస్ ఓపెనర్ 137 పరుగులు చేసి ఆసీస్ కు వరల్డ్ కప్ అందించడంలో ప్రధాన పాత్ర పోషించాడు. నాలుగో స్థానంలో రన్ మెషీన్ విరాట్ కోహ్లీ, ఐదో స్థానంలో మిచెల్, ఆరో స్థానంలో క్లాసన్, ఏడో స్థానంలో మార్కో జాన్సెన్ లను ఎంపిక




చేశారు.

2023 లో కోహ్లీ ఆరు సెంచరీలతో 1377 పరుగులు చేయగా.. కివీస్ ఆటగాడు మిచెల్ 1204 పరుగులు చేశాడు. వికెట్ కీపర్ బ్యాటర్ క్లాసన్ మెరుపు ఇన్నింగ్స్ లు ఆడాడు. ఏకైక ఆల్ రౌండర్ గా మార్కో జాన్సెన్ బ్యాటింగ్, బౌలింగ్ లో సత్తా చాటాడు. 8 వ స్థానంలో జంపా, 9,10,11 స్థానాల్లో వరుసగా భారత ప్లేయర్లు కుల్దీప్ యాదవ్, సిరాజ్, మహమ్మద్ షమీలు ఉన్నారు.

# సెమీస్‌కు దూసుకెళ్లిన గాఫ్.. టైటిల్‌కు

## రెండడుగుల దూరంలో జకోవిచ్

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో డిఫెండింగ్ చాంపియన్ నొవాక్ జకోవిచ్ కు ఎదురన్నదే లేకుండా పోయింది. మంగళవారం జరిగిన క్వార్టర్స్‌లో టేలర్ ఫ్రిట్జ్ ను చిత్తుగా ఓడించిన జకో..

11వ సారి సెమీస్‌కు దూసుకెళ్లాడు. అమెరికా టీనేజర్ కొకో గాఫ్ మహిళల సింగిల్స్‌లో సెమీ ఫైనల్లో అడుగుపెట్టింది. 7–6(6), 6–7(3), 6–2తో మర్టా కొస్ట్యుక్‌ను మట్టికరిపించింది. ఆమెకు ఇది తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీస్ కావడం విశేషం.

జకోవిచ్, టేలర్‌లు తొలి సెట్ నుంచి హోరాహోరీగా తలపడ్డారు. మొదటి రౌండ్‌లో టేలర్ మూడు బ్రేక్ పాయింట్లు కాపాడుకున్నాడు. అయినప్పటికీ జకో తొలి సెట్ గెలుచుకోగా.. రెండో సెట్‌లో టేలర్ పైచేయి సాధించాడు. అయితే.. ఆ తర్వాత జరిగిన రెండు సెట్లలో వరల్డ్ నంబర్ 1 జకోవిచ్ తన మార్క్ షాట్లతో విరుచుకుపడ్డాడు. చివరకు 7–6(3), 4–6, 6–2, 6–3తో మ్యాచ్‌ను ముగించాడు. దాంతో, రోజర్ ఫెదరర్ తర్వాత అంతర్జాతీయ టెన్నిస్‌లో 700 వ హార్డ్ కోర్టు విజయం నమోదు చేసిన ఆటగాడిగా జకో రికార్డు నెలకొల్పాడు. యూఎస్ ఓపెన్ విజేత అయిన గాఫ్ క్వార్టర్స్‌లో



రఫ్ఫాడించింది. మూడు గంటల పాటు సాగిన మ్యాచ్‌లో మర్టా కొస్ట్యుక్‌ను 7–6(6), 6–7(3), 6–2తో చిత్తు చేసింది. తొలి సెట్‌లో వెనకబడినా .. కీలకమైన పాయింట్లు నెగ్గి మ్యాచ్‌పై పట్టు సాధించింది. తద్వారా ఒకే క్యాలండర్ ఇయర్‌లో వరుసగా 10 మ్యాచ్‌లు గెలిచిన రెండో క్రీడాకారిణిగా గాఫ్ రికార్డు సృష్టించింది. గాఫ్ కంటే ముందు బెల్జియం స్టార్ జస్టిన్ హెనిన్ 2001లో ఈ ఫీట్ సాధించింది.

# ఉప్పల్‌లో 'బజ్ బాల్'కు దబిడి దిబిడే

చాన్నాళ్ల తర్వాత.. హైదరాబాద్‌లో టెస్ట్ మ్యాచ్ జరగబోతోంది. జనవరి 25 నుంచి భారత్–ఇంగ్లాండ్ మధ్య మ్యాచ్ జరగనుంది. టీమిండియాకు ఎంతో కలిసొచ్చిన ఉప్పల్ స్టేడియంలో మరో విక్టరీ కోసం రెడీ అయింది రోహిత్ సేన.

ప్రపంచ క్రికెట్లో దిగ్గజ టీమ్స్ భారత్–ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ మ్యాచ్ జరగబోతోంది. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జనవరి 25వ తేదీ నుంచి టెస్ట్ మ్యాచ్ ప్రారంభ కానుంది. మ్యాచ్ కోసం భారీ ఏర్పాట్లు చేసింది హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్. ఉప్పల్‌లో మ్యాచ్ అంటే భారత్‌కే విజయావకాశాలు ఎక్కువ. ఎందుకంటే.. ఉప్పల్ స్టేడియంలో ఓటమి ఎరుగని టీమ్‌గా భారత్‌కు ట్రాక్ రికార్డ్ ఉంది. ఉప్పల్‌లో ఇప్పటివరకూ అయిదు టెస్టులాడిన టీమ్ఇండియా నాలుగు మ్యాచ్‌ల్లో ఘన విజయాలు సాధించింది. ఓ మ్యాచ్‌ను డ్రా చేసుకుంది.

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి ఉప్పల్ గ్రౌండ్ ప్రత్యేకం. టెస్టుల్లో 379 పరుగులు చేశాడు. ఓ డబుల్ సెంచరీని ఖాతాలో వేసుకున్నాడు విరాట్. తనకు అచ్చొచ్చిన ఉప్పల్‌లో విరాట్ ఈసారి మ్యాచ్ ఆడటం లేదు. వెటరన్ టెస్టు బ్యాటర్ పుజారాకు ఇక్కడ గొప్ప రికార్డు ఉంది. పుజారా సైతం ఇక్కడ డబుల్ సెంచరీ చేశాడు. బౌలింగ్‌లో చూసుకుంటే ఉప్పల్‌లో స్పిన్నర్లదే ఆధిపత్యం. ఇప్పటివరకూ



టెస్టుల్లో ఇక్కడ అత్యధిక వికెట్లు తీసిన టాప్–5 బౌలర్లలో నలుగురు స్పిన్నర్లే. అశ్విన్, జడేజా, ప్రజ్ఞాన్ ఓజా, ఉమేష్ యాదవ్, హర్భజన్‌కు ఉప్పల్ అచ్చొచ్చిన గ్రౌండ్. ఇవాళ్టి నుంచి ప్రారంభమయ్యే మ్యాచ్‌లోనూ.. భారత్ విజయఢంకా మోగించాలని కోరుకుంటున్నారు క్రికెట్ ఫ్యాన్స్.

**మొదటి టెస్టుకు భారత జట్టు అంచనా:**

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, శ్రీకర్ భరత్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

# బీసీసీఐ స్పెషల్ ప్లాన్..మార్చ్ 22 నుంచి ఐపీఎల్ 2024

భారత అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ ఎడిషన్ గురించి బీసీసీఐ కీలక అప్ డేట్ ఇవ్వనుంది. నివేదికల ప్రకారం మార్చ్ 22 నుంచి మే 26 వరకు ఈ మెగా టోర్నీ జరిపే యోచనలో బీసీసీఐ ఉన్నట్లు తెలుస్తుంది. జూన్ 1 నుంచి వెస్టిండీస్, అమెరికా వేదికగా టీ20 వరల్డ్ కప్ జరగనుంది. దీంతో ఈ పొట్టి సమరానికి ఒక వారం రోజులు ముందుగానే ఐపీఎల్ కు ముగింపు పలకాలని బీసీసీఐ భావిస్తోందట. అధికారిక సమాచారం మరో రెండు రాజుల్లో రానుంది. వరల్డ్ కప్ లో భారత్ తమ తొలి మ్యాచ్ ను జూన్ 5 న ఐర్లాండ్ తో ఆడనుంది. ఐపీఎల్ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ఫిబ్రవరి 22 నుండి మార్చి 17 వరకు జరుగుతుంది. డబ్ల్యూపీఎల్ బెంగళూరు, ఢిల్లీ వేదికలుగా జరపాలని బీసీసీఐ ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పటికీ లీగ్‌ని ఇండియాలోనే జరపాలని బీసీసీఐ తీవ్రంగా కృషి చేస్తోంది. సార్వత్రిక ఎన్నికల కారణంగా 2009 మరియు 2014లో వరుసగా రెండు పర్యాయాలు IPL విదేశాలకు తరలించ



బడింది. 2009లో ఐపీఎల్ రెండో సీజన్ దక్షిణాఫ్రికా వేదికగా జరిగింది. 2014 లో ప్రారంభ మ్యాచ్ లను UAE లో.. మిగిలిన మ్యాచ్ లను ఇండియాలో నిర్వహించారు. 2019 లో సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పటికీ టోర్నీని మాత్రం భారత్ లోనే నిర్వహించారు. ఒకవైపు ఎన్నికలు.. మరోవైపు టీ20 వరల్డ్ కప్ ఉండడటంతో బీసీసీఐ ఐపీఎల్ 2024 షెడ్యూల్ ను ఎలా ప్లాన్ చేస్తుందో ఆసక్తికరంగా మారింది.

# ఇంగ్లండ్ లయన్స్‌తో రెండో టెస్టు..

## భారత జట్టులోకి రింకూ సింగ్!

ఇంగ్లండ్ లయన్స్‌తో రెండో అనధికారిక టెస్టులో తలపడేందుకు భారత–ఎ జట్టు సిద్ధమవుతోంది. జనవరి 24 నుంచి అహ్మదాబాద్ వేదికగా ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇప్పటికే తొలి టెస్టు డ్రాగా ముగిసిన సంగతి తెలిసిందే. ఇక రెండో టెస్టు కోసం భారత జట్టులోకి మిడిలార్డర్ బ్యాటర్ రింకూ సింగ్‌ను సెలక్టర్లు చేర్చారు.

తొలుత కేవలం మూడో అనధికారిక టెస్టుకు మాత్రమే రింకూను ఎంపిక చేసిన సెలక్టర్లు.. ఇప్పుడు రెండో టెస్టుకు కూడా అతడికి ఛాన్స్ ఇచ్చారు. ఈ విషయాన్ని బీసీసీఐ అధికారికంగా మంగళవారం ప్రకటించింది. కాగా రింకూ ప్రస్తుతం రంజీ ట్రోఫీ–2024లో ఉత్తరప్రదేశ్ తరపున ఆడతున్నాడు. అయితే సెలక్టర్లు నుంచి పిలుపు రావడంతో అనుకున్నదానికంటే ముందే భారత–ఏ జట్టుతో రింకూ కలవనున్నాడు. ఇంగ్లండ్ లయన్స్‌తో రెండో టెస్టుకు భారత జట్టు: అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పాటిదార్,



సర్ఫరాజ్ ఖాన్, తిలక్ వర్మ, కుమార్ కుషాగ్రా, వాషింగ్టన్ సుందర్, సౌరభ్ కుమార్, అర్షదీప్ సింగ్, తుషార్ దేశ్‌పాండే, విద్వాత్ కావరప్ప, ఉపేంద్ర యాదవ్, ఆకాష్ దీప్, యశ్ దయాల్, రింకు సింగ్

# రాయుడు మెరుపు ఇన్నింగ్స్.. డేవిడ్ విధ్వంసం

దుబాయ్ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ లీగ్ టీ20లో ముంబయి ఇండియన్స్‌కు చెందిన ఎంఐ ఎమిరేట్స్ బోణీ కొట్టింది. గల్ఫ్ జెయింట్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 18 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఎమిరేట్స్ అయిదు వికెట్లకు 179 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో గల్ఫ్ జెయింట్స్ తొమ్మిది వికెట్లు కోల్పోయి 161 పరుగులే చేసి ఓటమిపాలైంది.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ ఎమిరేట్స్ రెండో ఓవర్‌లోనే వికెట్ కోల్పోయింది. విల్ (1) నిరాశపరిచాడు. మహ్మద్ వసీమ్ (19బీ 18 బంతుల్లో)తో కలిసి ఆండ్రూ ఫ్లెచర్ (28బీ 38 బంతుల్లో) నిదానంగా బ్యాటింగ్ చేయడంతో ఎమిరేట్స్ రన్‌రేట్ దారుణంగా పడిపోయింది. అయితే వారిద్దరు ఔటైన అనంతరం నికోలస్ పూరన్ (51బీ 28 బంతుల్లో), అంబటి రాయుడు (25బీ 16 బంతుల్లో) చెలరేగారు. వీరిద్దరు ఎడాపెడా బౌండరీలతో స్కోరుబోర్డు పరుగులు పెట్టించారు. కానీ దూకుడుగా ఆడే క్రమంలో వీరిద్దరు 18వ ఓవర్‌లో పెవిలియన్‌కు చేరారు. ఈ దశలో బ్యాటింగ్‌కు టిమ్ డేవిడ్ విధ్వంసం సృష్టించాడు. 15 బంతుల్లో 41 పరుగులు చేశాడు. రెండు ఫోర్లు, అయిదు సిక్సర్లు బాదాడు. చివరి నాలుగు ఓవరల్లో ఎమిరేట్స్ 58 పరుగులు చేసింది. గల్ఫ్ బౌలర్లలో క్రిస్ జోర్డాన్ రెండు వికెట్లు తీశాడు. అనంతరం ఛేదనలో గల్ఫ్ జెయింట్స్‌కు శుభారంభం లభించింది. ఓపెనర్లు జెమి స్మిత్ (17బీ 13 బంతుల్లో), జేమ్స్ విన్స్ (52బీ 43



బంతుల్లో) తొలి వికెట్‌కు 48 పరుగులు జోడించారు. కానీ ఎమిరేట్స్ బౌలర్లు క్రమంగా వికెట్లు తీస్తూ గల్ఫ్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. అయితే జెమీ ఓవర్టన్ గొప్పగా పోరాడాడు. 18 బంతుల్లో 41 పరుగులు చేశాడు. కానీ అతడికి ఇతర బ్యాటర్ల నుంచి సహకారం లభించకపోవడంతో గల్ఫ్ ఓటమిపాలైంది. ఎమిరేట్స్ బౌలర్లలో ఫరూకీ నాలుగు వికెట్లతో సత్తాచాటాడు. కాగా, దుబాయ్ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయుడు నిరాశపరిచిన విషయం తెలిసిందే. ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన రాయుడు 2 బంతుల్లో 1 పరుగు మాత్రమే చేసి ఔటయ్యాడు. సికిందర్ రాజా బౌలింగ్‌లో రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఈ మ్యాచ్‌లో ముంబయి ఎమిరేట్స్ 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. కానీ గల్ఫ్‌పై మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు.

# ఫిబ్రవరి 23న రెండో సీజన్



మహిళల క్రికెట్‌కు విశ్వఖ్యాతి తీసుకొచ్చిన మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. ఈ మెగా టోర్నీని ఫిబ్రవరిలో నిర్వహిస్తారనే వార్తలు వచ్చిన నేపథ్యంలో బీసీసీఐ అధికారక ప్రకటన చేసింది.

ఫిబ్రవరి 23న టోర్నీ షురూ అవుతుందని తెలిపింది. అదే రోజు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో తొలి మ్యాచ్ నిర్వహించనున్నారు. ఆరంభ పోరులో డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్, రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయి. రాయల్ చాలెంజర్స్ బెంగళూర్, యూపీ వారియర్స్ జట్ల మధ్య ఫిబ్రవరి 24న రెండో మ్యాచ్ జరుగనుంది. మార్చి 15న ఎలిమినేటర్ పోరు.. మార్చి 17న ఫైనల్ నిర్వహించనున్నారు. తొలి సీజన్‌లో ముంబైకే పరిమితమైన డబ్ల్యూపీఎల్.. రెండో సీజన్‌లో రెండు నగరాల్లో జరుగనుంది. ఐదు జట్లు బెంగళూరు, ఢిల్లీ వేదికగా 22మ్యాచ్‌లు ఆడనున్నాయి. అత్యధికంగా బెంగళూరులో 11 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. మార్చి 4 తర్వాత టోర్నీ మొత్తానికి ఢీల్లీ ఆతిథ్యం ఇవ్వనుంది.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సక్సెస్ కావడంతో మహిళలకు ఓ టీ20 లీగ్ ఉంటే బాగుంటుందని బీసీసీఐ తొలిసారి మహిళల ప్రీమియర్ లీగ్‌కు నిరుడు శ్రీకారం చుట్టింది. ఊహించినట్టుగా డబ్ల్యూపీఎల్ తొలి సీజన్ క్రీడాభిమానులను ఎంతగానో అలరించింది. ముంబై వేదికగా జరిగిన ఈ టోర్నీలో.. ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు టైటిల్ కోసం పోటీ పడ్డాయి. లీగ్ దశ నుంచి అదరగొట్టిన ముంబై, ఢిల్లీ టైటిల్ పోరులో తలపడ్డాయి. అయితే.. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని ముంబై చాంపియన్‌గా అవతరించింది.

# అయోధ్యలో డూప్లికేట్ కోహ్లీ..

న్యూఢిల్లీ: టీమిండియా క్రికెటర్ విరాట్ కోహ్లీ డూప్లికేట్ ఒకరు సోమవారం అయోధ్యలో సందడి చేశాడు. అచ్చం కోహ్లీ లాగే ఉన్న ఓ వ్యక్తి.. టీమిండియా దుస్తుల్లో కనిపించాడు. దీంతో అయోధ్య కార్యక్రమానికి వచ్చిన చాలా మంది అతనితో సెల్ఫీ దిగేందుకు ఎగబడ్డారు. వాస్తవానికి అయోధ్య వేడుకకు రావాలని క్రికెటర్ కోహ్లీని ఆహ్వానించారు. కానీ అతను వెళ్లలేదు. అయితే డూప్లికేట్ కోహ్లీ కనిపించడంతో జనం అతని చుట్టే తిరిగారు. సెల్ఫీ ఫోటోలు, వీడియోల కోసం ప్రయత్నించారు. ఆ వీడియో ఒకటి ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నది. మరో వైపు క్రికెటర్ కోహ్లీ.. ఇంగ్లండ్‌తో జరగనున్న తొలి రెండు టెస్టులకు దూరం కానున్న విషయం తెలిసిందే. వ్యక్తిగత కారణాల వల్ల ఆ మ్యాచ్‌లకు దూరంగా ఉండనున్నట్లు అతను ప్రకటించాడు. అయితే ఏ కారణం చేత అతను టెస్టులకు దూరం అయ్యాడన్న విషయాన్ని బీసీసీఐ వెల్లడించలేదు. కానీ కోహ్లీ తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది. ఈనెల 25వ తేదీ నుంచి హైదరాబాద్‌లో తొలి టెస్టు జరగనున్న విషయం తెలిసిందే.

# 'టెస్ట్ టీమ్ ఆఫ్ ది ఇయర్'లో జడ్డూ, అశ్విన్

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ మంగళవారం పురుషుల 'టెస్ట్ టీమ్ ఆఫ్ ది ఇయర్ 2023'ను ప్రకటించింది. నిరుడు సుదీర్ఘ ఫార్మాట్‌లో అత్యుత్తమంగా రాణించిన 11 మందిని ఎంపిక చేసింది.

ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023 ఫైనల్లో ఆడిన భారత్, ఆస్ట్రేలియా జట్ల నుంచి ఏడుగురుని ఐసీసీ సెలెక్ట్ చేసింది.

ప్యాట్ కమిన్స్ కెప్టెన్‌గా ఉన్న ఈ జట్టులో ఆసీస్ నుంచి ఏకంగా ఐదుగురు చోటు దక్కించుకోగా.. టీమిండియా



నుంచి ఆల్‌రౌండర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజాలు ఎంపికయ్యారు. ఇంగ్లండ్ నుంచి ఇద్దరు, న్యూజిలాండ్, శ్రీలంక జట్టు నుంచి ఒక్కరు టెస్ట్ టీమ్ ఆఫ్ ది ఇయర్ 2023లో స్థానం దక్కించుకున్నారు. టెస్టు టీమ్ ఆఫ్ ది ఇయర్ : ఉస్మాన్ ఖవాజా, ట్రావిస్ హెడ్, అలెక్స్ క్యారీ, ప్యాట్ కమిన్స్(కెప్టెన్), మిచెల్ స్టార్క్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, దిముత్ కరుణరత్నే, కేన్ విలియమ్సన్, జో రూట్.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**